తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

## విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



# ప్రతి 50 ఓట్లకు ఒకరికి బాధ్యత అప్పగిస్తాం

- హుస్నాబాద్ నియోజకవర్గంలో 11790 పట్టభద్రుల ఓట్లు
- మండల నాయకులు టీంగా ఏర్పడి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి విజ్ఞప్తి చేయాలి
- విద్యా సేవ చేస్తున్న నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- హుస్నాబాద్ తిరుమల గార్డెన్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 26 మహాశివరాత్రి తెల్లారి 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తారని పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పక్కన ఒకటో నెంబర్ రాయాలన్నారు. మీరు ఇతర పట్టబద్రులను వారి ఓటును కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని చెప్పాలని అన్నారు. ఈ నియోజకవర్గంలో 11790 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయన్నారు. మండలాల వారిగా అక్కన్న పేట లో 1471 ఓట్లు రెండు పోలింగ్ స్టేషన్ లు, భీమదేవరపల్లి లో 1319 ఓట్లు ఒక పోలింగ్ స్టేషన్, చిగురుమామిడి మండలంలో 2179 ఓట్లు 3 పోలింగ్ స్టేషన్లు, ఎల్కతుర్తి మండలంలో 874 ఓట్లు ఒక పోలింగ్ బూత్, హుస్నాబాద్ మండలం పట్టణం కలిపి 2561 ఓట్లు 3 పోలింగ్ స్టేషన్ లు, కోహెడ 1501 ఓట్లు 2 పోలింగ్ స్టేషన్ లు, సైదాపూర్ మండలంలో 1872 ఓట్లు 2 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని తెలిపారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ జెండా ఎలా ఊపినమో పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి అన్నారు. మన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు మండలాల వారిగా, గ్రామాల వారిగా ఓటు లిస్ట్ - మిగతా2లో

# గ్రామీణ రోడ్లకు మరమ్మతులను చేపట్టాలి



- అన్ని గ్రామాల రోడ్లు గుంతల మయం
- ప్రజలు ఇబ్బందులు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు

- సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయం
- సేవాలాల్ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని బంజారాలను ముందుకు సాగాలి
- బంజారాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది



# ప్రతి 50 ఓట్లకు ఒకరికి బాధ్యత అప్పగిస్తాం

-మొదటిపేజీ తరువాయి

వస్తుందని ప్రతి 50 ఓట్లకు ఒకరిని బాధ్యత అప్పగిస్తాం అన్నారు. వారిని సమన్వయం చేసే విధంగా మండల నాయకులు ఒక టీంగా ఏర్పడి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి విజ్ఞప్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న పనులు గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలిసిన మళ్లీ ఇంటింటికి తెలుపాలని అన్నారు. రైతులకు ఎన్ని ఎకరాలు భూమి ఉందని అవసరం లేదని ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలు రైతులకు రైతు భరోసా నిధులు పడుతాయని

ఈనెల చివరలోపు ప్రతి ఎకరాకు రైతు భరోసా నిధులు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు కొనసాగుతున్నాయని ప్రతి గ్రామంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం అన్నారు. అక్కచెల్లెళ్లకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం అన్నారు.

రైతులకు 2 లక్షల లోపు ఉన్నవారికి రైతు రుణమాఫీ పూర్తి చేశాం అన్నారు. గతంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి ఐదేళ్లు తీసుకున్న బిఆర్ఎస్ ఎన్నికల్లో పోటీలోనే లేదన్నారు.

బీజేపీ వాళ్ళు ఎవరైనా ఓటు వేయమని అడిగితే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఏమయ్యాయి అని అడగండి అన్నారు. నరేందర్ రెడ్డి విద్యా సేవ చేస్తున్నారన్నారు. బిజెపి అభ్యర్థి ఎక్కడ ఈ ప్రాంతానికి సంబంధం లేదని మన ఉమ్మడి జిల్లా బిడ్డ 3 లక్షల 50 వేల ఓట్లు ఉంటే సగం కంటే ఎక్కువ ఓట్లు మన జిల్లా నుండి మన అభ్యర్థిని గెలిపించుకోవాలి అన్నారు. నా ఊరు అభిమానం ఉంటదని బిజెపి అభ్యర్థి దుష్ప్రచారం నమ్మకండి అని తెలిపారు. రైతులకు పెన్షన్లు ఇస్తామన్న బిజెపి 3 ఉరితాళ్ల లాంటి నల్ల చట్టాలు తెచ్చారని నిరుద్యోగుల జీవితాలతో ఆడుకునే విధంగా అదానీ, అంబానీ లాంటి వ్యాపారస్తులతో తప్ప ఇంకో మాట మాట్లాడరన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన 14 నెలల పాలనలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అని

జాబ్ క్యాలండర్ ఇచ్చాం త్వరలోనే అనేక ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. పట్టభద్రులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తర తెలంగాణలోని 4 జిల్లాల వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వెయ్యాలన్నారు. నరేందర్ రెడ్డి నాకన్నా ఒక సంవత్సరం

ఎస్ఆర్ఆర్ కాలేజీలో జూనియర్ అని ట్యూషన్లు చెప్పుకుంటూ కష్టపడి కాలేజీలు స్థాపించారన్నారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆయన కాలేజీకి గెస్ట్ గా వెళ్ళినప్పుడు కూడా ఇదే చెప్పాన్నారు.

పిల్లలకు సరైన విద్యా బోధన అందాలని అధ్యాపకులకు మంచి జీతాలు ఇస్తూ కాలేజీలు నడిపించే సందర్భంలో కొంత ఇబ్బందులు ఉంటాయన్నారు. ఇది నరేందర్ రెడ్డి గారి ఎన్నికలు కాదని ఇవి మన ఎన్నికలు అన్నారు. మనం నిర్లక్ష్యం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం పడుతుందన్నారు.

మన గ్రామాల్లో ఉన్న పట్టభద్రుల ఒక్క ఓటు కూడా పోకుండా పట్టుకొని వాళ్ళందరితో ఓటు వేయించుకునే బాధ్యత గ్రామ అధ్యక్షులు మండల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులది అని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చూస్తే పూర్తిగా గల్లా కాళీ ఉందని అయినప్పటికీ ఆర్థికంగా సమర్థవంతంగా అందరి మంత్రులు కష్టపడి పథకాలు ఏమీ రద్దు చేయకుండా ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అన్నారు.

ప్రజాపాలకు మీ ఆశీర్వాదం కావాలి అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతి నాయకుడు మీ ఊర్లో ఉన్న పట్టభద్రులను కలిసి నేరుగా విజ్ఞప్తి చేసి అతని మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డికి వేసే విధంగా బాధ్యత తీసుకోవాలి అన్నారు. హుస్నాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సీరియల్ నెంబర్ 2 లో పక్కన ఒకటి నెంబర్ వేయాలన్నారు. 50 ఓటర్లకు ఒక ప్రతినిదీని పెట్టి పోల్ మేనేజ్మెంట్ చేసి అందరూ ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ఎన్నిక హుస్నాబాద్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ రావాలని కోరారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**సిద్దిపేట :** గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లోగల మహాత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా



ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మోడీ,రాహుల్ కులాలు తెలియాలంటే దేశవ్యాప్త కులగణన జరపాలి...

**అగ్రనేతల కులాలపై రాష్ట్రంలో జరుగుతున్న చర్చలపై జాజుల శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్**

**హైదరాబాద్ :** బీసీల పేరుతో రాజకీయాలు చేయొద్దని మోడీ కులం బయటపడాలన్న రాహుల్ గాంధీ కులం బయటపడలన్న దేశవ్యాప్తంగా బి సి కుల గణన చేయాలని అనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎల్బీ నగర్ లో బొమ్మగోని ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.రాష్ట్రంలో మోడీ కులం ఏంటీ రాహుల్ కులం చెప్పండి అంటూ ఆ పార్టీల నాయకుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చ నడుస్తుంది అని వీరి కులాలు తెలియాలి అంటే దేశవ్యాప్త కులగణన చేపడితే తెలుస్తుంది. అన్నారు నిజంగానే బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే దేశవ్యాప్త కులగణగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.బీసీ కులాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజసింగ్ బీసీ వాదం కంటే ఎక్కువ హిందు వాదంపైన పనిచేస్తాడు. ఆయన బీసీ బిడ్డ అయినందుకు ఆ పార్టీ ఆయనను నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉన్నత పదవులు రాజాసింగ్ లాంటి ఓ బిసి బిడ్డను ఎందుకు ఇవ్వరు అన్నారు.కమ్యూనిస్టు ఉద్యమాలు జరూపుతూనే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహానీయుడు ధర్మభిక్షం అన్నారు.

# చిట్కుల్ ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు





**-బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్**

**-నీలం మధు ముదిరాజ్..**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

బంజారాల సంఘ సంస్కర్తగా, ఆధ్యాత్మిక గురువుగా, ప్రకృతి ప్రేమికుడిగా బంజారాల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి చిట్కుల్ లోని ఆయన నివాసంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సంత్ సేవాలాల్ చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశవ్యాప్తంగా వున్న లంబాడా,బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా వున్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని కొనియాడారు. బంజారాల హక్కులు, నిజామ్, మైసూరు పాలకుల దాష్టీకాలకు వ్యతిరేకంగా.. 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సంత్ సేవాలాల్ కీలక భూమిక పోషించారని తెలిపారు. ఆంగ్లేయులు, ముస్లిం పాలకుల ప్రభావాలకు లోను కాకుండా, ఇతర సంప్రదాయాల్లోకి బంజారాలు మారకుండా సేవాలాల్ ఎంతగానో కృషి చేశారన్నారు. తద్వారా బంజారాలకు ఆయన ఆరాధ్య దైవమయ్యాడు. అలాంటి మహనీయుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్ యం ర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

**-బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, జయంతి వేడుకలలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమపానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారని, సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన




వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, శ్రీమతి కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించిన అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ కార్యాలయాన్ని శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. వారిరువురిని మైత్రి కన్స్ట్రక్షన్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులుగా సమాజ శ్రేయస్సు కై పనిచేస్తూ మరొక అడుగు ముందుకు వేస్తూ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించి, సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో కన్స్ట్రక్షన్ లోన్లు ఇప్పించి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రాంతాన్ని ఎంచుకొని ఇలాంటి ఆఫీసు ఓపెన్ చేయడం సంతోషకరమని, ఆఫీస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి తెల్ల హరికృష్ణ ఆల్విన్ కాలనీ డివిజన్ కి సంబంధించిన వివిధ రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, మహిళా నాయకురాలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ బోధనాలు అనుసరణీయం

**-బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు/ప్రజాజ్యోతి

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి అనుసరణీయమని పటాన్ చెరుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని రాళ్ల కత్వ తాండ, ఐలాపూర్ తాండ, వెలిమెల తాండ, కొల్లూరు తాండ లలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనపూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారులు పి.పి. రాథోడ్, నాగేశ్వర్ నాయక్, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభ



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి )

నేడు ఉదయం 10 గంటలకు జూబ్లీహిల్స్ లోటస్ పాండ్ లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియం హాలులోభవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘంనాయకులు సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు.రావి నారాయణరెడ్డి కాలనీ భూ పోరాట కేంద్రంలో బికెఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముత్యాల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య బికెఎం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు రత్నాకర్ రావు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు ఎలక్ట్రీషన్ ప్లంబర్ స్ భవననిర్మాణ కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ వివిధ రంగాల్లో పనిచే వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుఅజ్మీర్ హర్సింగ్ నాయక్ బికెఎం అబ్దుల్లాపూర్మెట్ మండల కోశాధికారి మంగళపల్లి రవిఆవుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన హర్షవర్ధన్ రెడ్డి, బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**
శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట
కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్, భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరైయ్యి విగ్రహాప్రతిష్ట ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పారెడ్డి, సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, సాదు ప్రతాప్ రెడ్డి, తూము మనోజ్, శివ చౌదరి, కృష్ణ రాజపుట్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి

**-పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గ మియపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉందని,1976లో ఇందిరమ్మ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు.రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని,దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీ గారిదే అని.దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్,మనెపల్లి,సాంబశివరావు,తిరుపతి,యాలమంచి ఉదయ్ కిరణ,రవి కుమార్, ప్రభాకర,రెహమాన్,గోపాల్ నాయక్,బాలు నాయక్,శివ,రవి,తండా ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు

**-సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయం**
**-సేవాలాల్ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని బంజారాలను ముందుకు సాగాలి**
**-బంజారాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది**
**-కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**
శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని శనివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, సేవాలాల్ మహరాజ్ జయంతి పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించిందని గుర్తు చేశారు. సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారని, సంత్ సేవాలాల్ మహరాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచారన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారని, ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యిందన్నారు. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, రేష్మ, ఏం సి మెంబర్ పనింద్ర, గిరిజన సంఘ నాయకులు రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ధర్మ నాయక్, జిల్లా నాయకులు చిరంజీవి, శివ నాయక్, భాష, శివ, శ్రీను, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, నితిన్ గౌడ్, నజీర్ బాయ్, అక్బర్ బాయ్, గిరి నాయుడు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర

**-భూగర్భ డ్రైనేజి, మంచి నీటి పైప్ లైన్ల పనులు త్వరలోనే చేపడతామని హామీ**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లీ తండా లో స్థానిక ప్రజా సమస్యలపై ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ కాలనిలో భూగర్భ డ్రైనేజీ, మంచి నీటి పుప్ లైన్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే కార్పొరేటర్ స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన నిధులు కేటాయించి సమస్యను వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. పురాతన నీటి పైపులైన్లను ఆధునిక పైపులైన్లతో మార్చి,నీటి సరఫరా వ్యవస్థ మెరుగుపరిచి పరిపుష్టమైన మంచినీటి సరఫరా కోసం కొత్త మోటార్లు %౬% పంప్హౌస్లు . ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు శ్రీరామ్ నాయక్,రాజు నాయక్, రాణి, నర్సింగ్ నాయక్,ప్రకాశ్, నరసింహ,సుమన్, రాజు,నరసింహ,మోహన్ రెడ్డి,రాజ్ కుమార్,బాబు,శంకర్,శ్యామ్ రాథోడ్, రాములు నాయక్, సంతోష్ నాయక్,శ్రీశైలం, కృష్ణ, దేవ,నరేందర్,గోవర్ధన్,గోపనపల్లీ తండా కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పారామములు వై ఎస్ కళ్యాణి కూచిపూడి నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధి శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వై ఎస్ కళ్యాణి కూచిపూడి నృత్య ప్రదర్శన లో శివాష్టకం, బాలగోపాలా తరంగం అంశాలను ప్రదర్శించారు. అదేవిధంగా భువనేశ్వరి బరిక్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ఆద్యంతం అలరించింది.ఝేమ్ ఝేమ్ తనన, నమశ్శివాయ, అన్నమాచార్య కీర్తన, వినాయక కౌతం,మూషిక వాహన, మండూక శబ్దం, రామదాసు కీర్తన అంశాలను అవని,దీపాలి, అక్షర,రసజ్ఞ, నిత్యశ్రీ, దీక్షిత, శ్లోక,సహన, ఇషాన్వి, శ్రీహిత, తాన్విక, అక్షయ మొదలైనవారు ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ వనజ ఉదయ్,డాక్టర్ కిరణ్మయి బోనాల విచ్చేసి కళాకారులను అభినందించారు.



# గ్రామీణ రోడ్లకు మరమ్మతులను చేపట్టాలి

**- అన్ని గ్రామాల రోడ్లు గుంతల మయం**
**- ప్రజలు ఇబ్బందులు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**
**- సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల డివిజన్ లోని అన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ... అన్ని గ్రామాల రోడ్లు పూర్తిగా గుంతల మయం అయ్యాయని అనేక ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి అధికారులు ప్రజల బాధలను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. చేవెళ్లలో ఆర్ అండ్ బి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అన్ని గ్రామాలకు యుద్ధప్రాతిపదికన రోడ్లు కొత్తవి వేయాలని కోరారు.పది సంవత్సరాల నుంచి ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల మరమ్మత్తులను చేపట్టలేదని ఇప్పుడు రోడ్ల మరమ్మత్తు కోసం10 కోట్ల నిధులు మంజూరైన సందర్భంగా వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ట్రాన్స్పోర్ట్ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షులు కిష్టయ్య, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వెంకటయ్య, సురేష్, మాల సురేష్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-యాంటీ నార్కోటిక్ డి.ఎస్.పి బుచ్చయ్య**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి )**

భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులను కొన్ని అసాంఘిక శక్తులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించుకునేందుకు తమ వ్యాపార కార్యకలాపాలకు విద్యార్థులను ఎరగా వేసి వారి జీవితాలను మొగ్గలోనే తుంచి వేస్తున్నారని అలాంటి అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ డిఎస్పి బుచ్చయ్య విద్యార్థులకు సూచించారు.హయత్ నగర్ కల్ప బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఒక కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ బుచ్చయ్య మాట్లాడుతూ కొందరు అపరిచిత వ్యక్తులు మనతో మాటలు కలిపి ఐస్ క్రీములు చాక్లెట్లు తినిపిస్తామంటూ మనతో పరిచయం పెంచుకొని దగ్గర అవుతారని ఇలాంటి వారి పట్ల విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలు కలిపిన ఐస్ క్రీమ్లు చాక్లెట్లు మనకు తినిపిస్తారు, ఆ చాక్లెట్లు తిన్న వెంటనే మనలో ఏదో తెలియని కొత్త ఉత్తేజం మొదలై అదో వింత అనుభూతికి లోనవుతాము. అదే అలవాటుగా మారి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిపోయి జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు. ఈ అలవాటు వ్యసనంగా మారి మత్తు పదార్థాలు లేని జీవితమే లేదనే స్థాయికి వాళ్లు దిగజారి పోతారన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు తినుబండారాలు తినమని బలవంతం చేస్తే తిరస్కరించాలని వారి వెంట ఒంటరిగా వెళ్లకూడదని



ఇలాంటి వ్యక్తులు ఎదురైతే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్కు సమాచారం అందించాలన్నారు,ఇప్పటివరకు యువతను టార్గెట్ చేసిన ఈ ముఠా ఇప్పుడు విద్యార్థులను టార్గెట్ చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇలాంటి వారి పట్ల విద్యార్థులు జాగ్రత్తగాఉండాలన్నారు. విద్యార్థులభవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పుడు ఒక కన్నేసి ఉంచాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జితేందర్ రెడ్డి శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సతీష్ కోఆర్డినేటర్ రవి శ్రీ చైతన్య పాఠశాల కల్ప బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి కిరణ్మయి ఏవో శేఖర్ డీన్ ఉమాకాంత్ ఇన్చార్జి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

**- 50 వేలు విరాళం అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం కిష్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి బిజెపి మండల అధ్యక్షుడు అత్తేలి అనంత్ రెడ్డి 50వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని దైవ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, జయసింహారెడ్డి, దామోదర్, కిష్టాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కైలాస్ హిల్స్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో పాల్గొనండి.....

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని కైలాస్ హిల్స్ (మహాదేవపురం ఫేజ్ వన్) కాలనీలో ఈనెల 26వ తేదీన జరగనున్న అసోసియేషన్ ఎన్నికల్లో పాల్గొనాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ ఓనర్స్ అందరూ ఉదయం 10:00 లకు కైలాస్ హిల్స్ లోని పార్కులో సమావేశం ఏర్పాటు చేసుకొని కొత్త కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



KAILASH HILLS COLONY WELFARE ASSOCIATION
(Regd. No. 6805/98)
Survey Nos. 281, 282, 283, 284, 288 & 295 Acres 32.10 Guntas, Gajularamaram, Quthbullapur Municipality & Mandal. R.R.Dist.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కైలాస్ హిల్స్ కాలనీ మహదేవపురం ఫేజ్-I, గాజులరామారం, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ, మేడ్చల్ జిల్లా కాలనీ సభ్యులందరికీ మరియు ప్లాట్ ఓనర్స్కు తెలియజేయునది ఏమనగా తేది:02-03-2025 ఆదివారం రోజున ఉ. 10.00 గంటలకు కాలనీ పార్క్ నందు జనరల్ బాడీ మీటింగ్ మరియు కొత్త కమిటీ ఎన్నుకోవడం జరుగును. కావున సభ్యులందరూ తప్పక హాజరుకాగలరని మనవి.

ఇట్లు: కైలాస్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రెసిడెంట్ శ్రీ పి. అశోక్ కుమార్ 9502680988
జనరల్ సెక్రటరీ శ్రీ వై. సతీష్ 9949432039

## గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్

**-మాజీ సర్పంచ్ జెట్ట కుమార్**



**నందిగామ, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ పంచాయతీలోని గిరిజన తండాల్లో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజన జాతిని సన్మార్గంలో నడిపించిన ఆది గురువు శ్రీ శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రవి నాయక్, రాము నాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మల్లేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిసిసి అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్



**ముషీరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**

ప్రముఖ సంఘ సేవకుడు పాతబస్తీ నాయకులు శ్రీనివాసు ముదిరాజ్ జి.శాంత దంపతుల కుమారుడు మణికంఠ-రేవతితో నగరంలోని ఓఎస్ కాశమాల ఫంక్షన్ హాల్ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తో పాటు ప్రభుత్వ డిస్టిక్ సైన్స్ అధికారి ధర్మేందర్ సంఘ సేవకులు శ్రీహరి, రమేష్ యాదవ్, ఉదయ పోతురాజు, చింతల మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె.శ్యామ్ రావు ముదిరాజ్, ప్రశాంత్, సంఘ సేవకులు వి.సత్యనారాయణ, మల్లేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, సోమ విజయ్ పోతురాజు పాల్గొని నూతన వధూవరులకు పూలమాలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు నిరుపేదల పక్షాన ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజక వర్గం వివేక్ నగర్ లో నివాసం ఉండే గైక్వాడ్ లక్ష్మణ్ (55) తండ్రి తులసీరావు లివర్ ఇన్ఫెక్షన్ వలన అత్తాపూర్ లోని జోయి హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకున్నారు. అనంతరం వారు కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,25,000 రూపాయలు మంజూరు అయ్యాయి. చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో గైక్వాడ్ లక్ష్మణ్ కి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా గైక్వాడ్ లక్ష్మణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, రమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు



**బాలానగర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**

శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్ లు శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనులను, వివిధ కేసుల పనితీరును పరిశీలించారు. 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన శశాంత్ ఎన్.ఏం (కర్ణాటక), అభిషేక్ షిగ్రా (రాజస్థాన్), హస్సన్ రియాజ్ (మల్దీవ్స్) లు పోలీస్ స్టేషను సందర్శించిన వారిలో ఉన్నారు. వీరికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సహకరించారు. స్టేషన్ పరదిలో పలు అంశాలపై సీఐ నర్సింహా రాజును వారు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులను ఆయన ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తుతోపాటు విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలపై బాలానగర్ సిఐ నర్సింహా రాజు వారికి సవివరంగా వివరించారు. ఇందులో సిఐ నర్సింహా రాజు తోపాటు ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి





**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , జనవరి 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ,అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. ఐసీసీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు,నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్ , పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హెూలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు . జిల్లా లో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ ,వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు . పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యత గా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం , క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలు గా చేర్చడం జరిగిందన్నారు . సర్వశిక్షాభియాన్,పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ ,పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్ లో నమోదు చేయాలని తెలిపారు . ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తీ చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో,డి ఇ ఓ వెంకటేశ్వర్లు , ఈ ఈ పి ఆర్ జగదీశ్ , జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేద, బలహీనవర్గలైన మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ, ఇళ్లులు వెంటనే ఇవ్వాలి.

**-ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి )**




ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్హులైన పేద, బలహీనవర్గాలైన మున్సిపల్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనీ ఈ రోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాబీర్ అలీ వినతిపత్రంతో పాటు అర్హులైన మున్సిపల్ కార్మికుల లిస్టు ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్ర జెండా పేద, బలహీన వర్గాల వైపు ఉంటుందని కనుక ఏ ప్రభుత్వం అధికారంలో వున్న పేదలకు అన్యాయం చేస్తే ముందుగా ఉండేది ఎర్ర జెండానే అని గుర్తు చేశారు. గతంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లుల లిస్టులో అనేక అవకతవకలు వున్నాయి అని పేద ప్రజలకు కాకుండా పెద్ద భవనాలు వున్నా వారికే లిస్టులో పేరు వచ్చింది అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. అలాగే డబుల్ బెదురూమ్లో కూడా అనేక అవకాతకాలు వున్నాయి. అని కనుక పేద ప్రజల అపోహలు తొలగించి వెంటనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, అలాగే నిజాంపేట్ మున్సిపల్లో ఒక గ్రూప్ లీడరును మార్చడం వల్ల అ గ్రూపులో పనిచేసే కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదు అని వారికీ వెంటనే జీతాలు వచ్చే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్కు గండికోటే అనుమతిలేని అక్రమ భవనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గతంలో పాలకవర్గానికి బయపడి కొంత వెనకడుగు వేసిన ఇప్పుడు వున్నా అధికారులకు పూర్తి అధికారం ఉంటుంది. కనుక వెంటనే అటి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని, ఒక మంచి పనికి భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల పక్షాన పూర్తి మద్దతు ఇస్తాము అని లేని పక్షంలో పెద్ద ఎత్తున అర్హులైన పేద, బలహీన వర్గాలను సమీకరించి పోరాటం నిర్వహిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి . ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ (ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ) ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారుడు తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ తనకి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది.

# అంగరంగ వైభవంగా బోయినపల్లి వెంకటేశ్వర స్వామి రథయాత్ర



-వెంకటేశ్వర స్వామి రథయాత్ర కోలాటం ఆడుతున్న మురళీ కృష్ణ బృందం



సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ .15 ( ప్రజా జ్యోతి ).

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతం లో ప్రసిద్ధి చేందిన బోయినపల్లి వెంకటేస్వామి ఆలయ బ్రమోత్సవాలు ముదుంబై రంగనాధ చారి వేదపండితుల సమక్షం లో అంగరంగ వైభవంగా నిరవహిస్తున్నారు అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడైన వెంకటేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రథయాత్ర కన్నులపందువగా నిర్వహించా రు. వందల మంది భక్తుల నడుమ మంగళ వాయిద్యాలు , బాణాసంచాది వినోదములతో స్వామివారి రథయాత్ర కొనసాగింది , బ్రహ్మరథోత్సవం సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. మూలవి రాట్‌కు వివిధ అభిషేకాలు, అర్చనలు జరి పారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. బ్రహ్మ రథోత్సవం సందర్భంగా ఉత్సవవిగ్రహాన్ని అర్చకులు విశేషంగా అలం కరించారు. రథంపై ఉంచి పూజలు చేశారు. బోయినపల్లి నుంచే కాకుండా చుట్టుపక్కల నుంచి అనేక మంది భక్తులు తరలివచ్చారు. రథోత్సవం సందర్భంగా బోయినపల్లి ఆలయ పురవీధుల గో విందనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భాంగా మురళి కృష్ణ కోలాటం కల బృందం వారు చేసిన కోలాటం నృత్యం అందర్నీ విశేషంగా ఆకర్షించింది . రథయాత్ర అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమం లో నారాయణ , జగన్నాథం , లక్ష్మణ్ , రాంమోహన్ రావు , యాదయ్య , సుమంత్ రెడ్డి , సుధీర్ రెడ్డి , జంపన్న రవి , ఆలయ అర్చకులు పవన్ స్వామి , దీపక్ , శ్రీధర్ తదితరు ల తోపాటు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గున్నారు

# సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పర్యటనను విజయవంతం చేయండి.

-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పిలుపు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి )

ఈనెల 20న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మేడ్చల్ జిల్లా కౌన్సిల్,కార్యవర్గ సమావేశాల సందర్భంగా వస్తున్నారని కావున సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మరియు కౌన్సిల్ సభ్యులు మరియు మండల కార్యదర్శులు పాల్గొని భవిష్యత్తులో పార్టీ నిర్మాణం పైన చర్చిస్తారని అదేవిధంగా ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విధానాలు, ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయి, జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు కబ్జాకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూములు, చెరువులు వాటి పరిరక్షణ కొరకు ఏర్పడినటువంటి హైడ్రా పని తీరు పైన కూడా చర్చిస్తారని అన్నారు. జిల్లాతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చర్చలు ఉంటాయని కుదిరితే నియోజకవర్గంలో కబ్జాలకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూములను ప్రభుత్వ చెరువులను సందర్శిస్తారని, ముఖ్యంగా పరికిచెరువును గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్నటువంటి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములను సందర్శిస్తారని అదేవిధంగా ప్రభుత్వం కబ్జాదారులకు సహకరిస్తూ పేదవాళ్లు గుడిసె లేస్తే మాత్రం తొలగిస్తున్నారని రాబోవు రోజుల్లో గతంలో గుడిసెలు వేసుకున్నటువంటి పేదవాళ్ళందర్నీ సమీకరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే వేలాదిమంది ఇండ్లు లేని వాళ్లను సమీకరించి ఇక్కడి నుంచి పాదయాత్రగా హైకోర్టుకు వెళ్లి అక్కడే ప్రజలందరి తరఫున న్యాయమూర్తులకు ఇక్కడ జరుగుతున్నటువంటి కబ్జాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా అనేక అంశాల పైన కూడా చర్చలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని హరినాథ్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసయ్య శాఖ కార్యదర్శి యాకూబ్ నాయకులు కుమార్,పూర్ణచందర్ పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావొద్దు

-ఎంపీడీవో నరేందర్ రెడ్డి

-కలెక్టర్ ఆదేశాలతో అధికారులతో సమావేశం



యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):

వేసవి తీవ్రత మరింత సమీపిస్తున్న కొద్దీ ప్రధానంగా గ్రామాల్లో ప్రజలెవ్వరికి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. తాగునీరు, ఉపాధి హామీ పనుల ప్రారంభం, నర్సరీల్లో షెడ్ ఏర్పాటు, ఇతర అంశాలపై అధికారుల ద్వారా ఎంపీడీవో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి ఆవశ్యకతను గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో బోరు బావులు పనిచేయకపోయినా, ఏవైనా రిపేర్ లు తలెత్తిన వాటిపై దృష్టి సారించి మరమ్మతుల ద్వారా సరి చేయించాలని సూచించారు. గ్రామాల్లో అన్ని గృహాలకు సరైన రీతిలో మిషన్ భగీరథ నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూపొందించుకున్న ప్రణాళికల మేరకు ఉపాధి హామీ పనులకు సిద్ధం కావాలని పనుల్ని అన్ని గ్రామాల్లో ప్రారంభించడంతోపాటు నర్సరీల్లో షెడ్లు ఏర్పాటు చేయించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. సమావేశంలో ఏపీఓ లింగయ్య, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఈసీ శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు నిలయాలు దేవాలయాలు

- ఆంజనేయుడి గుడికి లక్ష విరాళం అంద జేసిన బిజెపి నేత డాక్టర్ వైభవ్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని చేవెళ్ల బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని మాజీ సర్పంచ్ అనసూయ సత్తయ్య ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. ప్రజలు దైవచింతనను అలవాటు చేసుకోవాలన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మిర్యాల మందచేసిన డాక్టర్ వైభవ్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి బూత్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ప్రకాష్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, జయసింహారెడ్డి, మధుకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లోజి రవి కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి )

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రిస్టియన్ మైనార్టీ కాంగ్రెస్ రాష్ట్ర కార్య నిర్వహణ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఇంచార్జి కో -ఆర్డినేటర్ కల్లోజి రవి కుమార్ పుట్టినరోజు సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దయానిది సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ భూపతి, 130డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి పాల్గొన్నార

## కొండాపూర్ లో అక్రమ నిర్మాణాలు సీజ్ చేసిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అంతస్తులపై అంతస్తుల నిర్మాణాలు చేసిన పలు భవనాలను శనివారం శేరిలింగంపల్లి సర్కిల్ -20 టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్ ఇబ్బందితో కలిసి నాలుగు భవనాలను సీజ్ చేశారు.కాలనీలో మొత్తం 36 భవనాలను గుర్తించినట్లు, ఇప్పటికే నోటీసులు సైతం అందజేసినట్లు అధికారులు తెలిపారు.అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో నమోదుకాని వారంతా ఫారాలు సమర్పించాలి

**-ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**



ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందడానికై ప్రభుత్వం చే ఇటీవల గతంలో నిర్వహించిన సర్వేలో నమోదుకాని వారి దరఖాస్తుల ఫారాలు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ నెల 16 నుంచి 28 వరకు మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు ఫారాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. గత ఏడాది నవంబర్ 11 నుంచి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రభుత్వంచే ప్రారంభమైందని సర్వేలో అన్ని గ్రామాల్లో కుటుంబ వివరాలు నమోదు కాని వారంతా దరఖాస్తు ఫారాలను నిర్ణిత వ్యవధిలోగా సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యువత వ్యాపార రంగాన్ని ఎంచుకొని ఆర్థికంగా రాణించాలి





**- చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్**

**- చేవెళ్లలో ఆదాబ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన భీమ్ భరత్**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**

యువత స్వయం ఉపాధి వ్యాపార రంగాలను ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఎండి అజార్, ఎండి ముస్తఫాలు నూతన ఆదాబ్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ఆదాబ్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి వ్యాపార రంగాలలో రాణించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి సాధ్యం కాదని యువత వ్యాపార రంగాలను ఎంచుకోవాలని సూచించారు. యువత స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. భోజనం ప్రియులకు నాణ్యమైన రుచికరమైన పదార్థాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులను రెస్టారెంట్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**- బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, యువ నాయకుడు వైభవ్ రెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వివిధ గ్రామాలలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, యువ నాయకుడు వైభవ్ రెడ్డి అన్నారు. శనివారం విద్యుత్ శాఖ ఏ డి నీ మర్యాదపూర్వకంగా కలిసి విద్యుత్ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్నది వేసవి కాలమని ఎండలు విపరీతంగా ఉన్నాయని విద్యుత్ సమస్య ఎక్కడ లేకుండా రైతులకు సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.ఏ డి కూడా విద్యుత్ సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రదర్శన



**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల కోసం అధికార యంత్రాంగం కసరత్తు వేగవంతంగా నిర్వహిస్తోంది. రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి - 2025 ఎన్నికలకు గాను రూపొందించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ప్రదర్శనకు ఉంచినట్లు శనివారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు అనువుగా ఉన్నాయా లేదా అన్న విషయమై ఇప్పటికే అధికారులతో నేరుగా వెళ్లి పోలింగ్ కేంద్రాలు సందర్శించి వసతుల్ని పర్యవేక్షించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సజావుగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శైలజ, ఇతర అధికారులతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవకే ధర్మ బిక్షం జీవితం అంకితం

**అబ్దుల్లాపూర్ మెట్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ భిక్షం ప్రజాసేవలో తరించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ పక్షాన పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని,ఆయన జీవితంప్రజాసేవకే అంకితం చేశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు ప్రధాన చౌరస్తా లో గల ఆయన కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం విగ్రహనీకి పల్లా వెంకట్ రెడ్డిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలతో కలసి పూల మాల వేసిఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మ గానీ ధర్మ బిక్షం మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా,రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ పక్షాన పేదలకు సేవలందించిన నిజమైన ప్రజా మనిషిగా మన్ననలు పొందారని,స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని సుమారు ఆరు సంవత్సరాలుగా కఠిన కారాగార శిక్ష అనుభవించిన నిజమైన భారత విప్లవకారుడని,భూ పోరాటాలు నిర్వహించి 4500 ఎకరాల సాగు భూమిని పేదలకు పంచిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ బిక్షం మని, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కార్మిక నాయకుడిగా ఎన్నో సేవలు పంచిన నాయకుడుగా పేద విద్యార్థుల వసతి గృహాలు నడపటం కోసం ఒకచేతి లో బిక్షం అడిగి మరో చేతితో దానం చేసిన సందర్భంగా రాజ్ బహుదూర్ వెంకట్రాంరెడ్డి బిక్షం కాస్త ధర్మ బిక్షం గా పేరు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు ఉజిని రత్నాకర్ రావు,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, మండలపార్టీ నాయకులు దాసరి ప్రసాద్, యాదగిరి, చందన, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు!

# ముడిమ్యాలలో శివ స్వాముల మహా పడిపూజ





**– సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. శివ స్వాముల మహా పడిపూజను సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్ స్వామి శివకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివ స్వాములు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పడిని పూలతో అలంకరించి వెలిగించారు. గ్రామం అంత శివనామ స్మరణతో మార్మోగింది. భక్తులు భారీగా వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు శివ స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పడాల ప్రభాకర్, రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, కొండపల్లి మాజీ సర్పంచ్ లోంక శ్రీనివాస్ గౌడ్, నాగరాజుగౌడ్, బుర్లా సాయినాథ్, పడాల జనార్ధన్, బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహేందర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, నాగరాజుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, త్రినేత్ర, కాసుల ఆనంద్ గౌడ్, సన్నాయిల సందీప్, పిసరి శ్రీకాంత్ రెడ్డి, అల్లాడు అభిషేక్ రెడ్డి, నితీష్ రెడ్డి, అఖిల్ రెడ్డి, శివ స్వాములు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల్లో చైతన్యం నింపిన మహనీయుడు సేవాలాల్

**– టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు వెంకటేష్**

**– సేవాలాల్ మందిర నిర్మాణ స్థలానికి ప్రత్యేక పూజలు**

**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతిని స్థానిక బంజారా గిరిజన నాయకులు ఘనంగా నిర్వహించారు. తక్కల్లపల్లి తండాలో శనివారం టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు అంగోత్ వెంకటేష్ ఆధ్వర్యంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వెంకటేష్ ఇతర నాయకులు మాట్లాడారు. బంజారాల్లో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక చైతన్యాన్ని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. బంజారా గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. త్వరలో నిర్మించనున్న సేవాలాల్



మందిర నిర్మాణ స్థలానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విజయ్ నాయక్, పూజారి సభావట్ రమేష్ నాయక్, రమావత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

**– సిఐటియు జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య**

**– మండల కన్వీనర్ చందు నాయక్**

**– కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్**

**– రవాణా కార్మికుల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన**

**యాచారం, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందు నాయక్ పేర్కొన్నారు. మాల్ లో శనివారం రవాణా కార్మికుల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఫ్రీ బస్సులతో కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. ఏడాది అవుతున్న నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ఏ ప్రకటన చేయలేదని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బంద్ ను ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్ర నాయకులకు అనేక పర్యాయాలు వినతులు ఇచ్చిన చర్చలేవి లేకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు ఏడాదికి రూ. 12 వేలు అమలు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించి జీఎస్టీలోకి తీసుకోవాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి కుటుంబానికి ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికులను చైతన్యపరిచి ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# కల్హేర్. విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం



**కల్హే ర్. 15. ఫిబ్రవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మార్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా జరుపారు. డీ.ఈ.ఓ.గా అర్చన, డీప్యూటీ డీ.ఈ.ఓ.గా సౌమ్య, ప్రధానోపాధ్యాయులుగా భానుప్రసాద్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఉపాధ్యాయుల మాక్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని వారి అనుభవాలను చర్చించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకాలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి మాణిక్యం



**కల్హే ర్.15. ఫిబ్రవరి ప్రజా జ్యోతి..**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం డిమాండ్ చేశారు. కల్హేర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కల్హే ర్ బాబురావు. మాట్లాడుతూ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలని ప్రజలకు మేలుకోరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎల్లకాలం ఉంటుందని కావున ప్రజలహితం కోరాలని తెలిపారు

## కుర్మ గొల్ల బీరప్ప దేవకళ్యాణం కోసం బోనాలు ఊరేగింపు

**కల్హే ర్.15. ఫిబ్రవరి ప్రజా జ్యోతి..**



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో బీరప్ప స్వామి–కామరాతి కళ్యాణం కోసం బోనాలు ఊరేగింపు ఘనంగా. వాడవాడలో వీధులలో నిర్వహించారు. గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో డప్పు కళాకారులు నృత్యాలు చేసి. పూనకాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ. తాజా సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు. కుర్మా గొల్ల యాదవ సంఘం. సంబు గంగాదాస్, ఎన్నాళ్ళ సాయి గొండ, కురుమ కుల పెద్ద సంఘం ఎన్నాళ్ళ బాలయ్య.మల్లయ్య, కేశి గొండ, అభిమానులు ప్రజలు భక్తులు తదితరులు ఊరేగింపు ఉత్సవాలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వెల్నెస్ హాస్పటల్ వారి సమక్షం లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )



ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు కొల్లూరు గ్రామంలో జనని ఫౌండేషన్ మరియు గ్రామ పెద్దల అద్వార్యంలో “సంగారెడ్డి వెల్నెస్ హాస్పటల్”వారి సమక్షంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగు తుంది. కావున గ్రామ ప్రజలందరూ మరియు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ క్యాంపులో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు ఈసీజీ, షుగర్, బిపి, తదితర వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరుతున్నాను. వెల్నెస్ హాస్పిటల్ డాక్టర్స్ కు చూపించు కొని డాక్టర్స్ సలహాలు సూచనలు పాటించి మీ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని కోరుతున్నాను ఉచితంగా మందులు మెడిసిన్స్ కుడా ఇవ్వడం జరుగుతోంది.

## వెల్దుర్తి లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు..



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి15

మండల కేంద్రమైన వెల్దుర్తిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దగిరిజనుల ఆరోగ్య దైవం మహావీర్ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం వెల్దుర్తి లో చెంచారెడ్డిపల్లి తండావాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ సామాజిక సేవలో ఎలాగైతే ముందుండి నడిపించారో, బంజారా సోదరులంతా కూడా అలాగే న్యాయపోరాటాలకి సిద్ధమై మీ భవిష్యత్ తరాలకు కూడా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ర్యాలీలు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.బంజారా ఆట పాటలతో మహిళలు చిన్నారులు నృత్యాలు చేశారు. బంజారా సంప్రదాయం ప్రకారం భోగ్ భండార్ సమర్పించి పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా చల్లగా ఉండాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బంజారా నాయకులు తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాల తోనే పశు సంపద అభివృద్ధి - పశు వైద్యులు





జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ, డి.డి.స్.కృషి విజ్ఞాన కేంద్రం, స్.యం .ఎఫ్.జి.బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఝరాసంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలి, గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలి అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్ధక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోష కాలు గల మేత దానా, మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ, ఫ్.ఎఫ్. యం.డి, సన్న జీవలకు షిప్ పాక్స్ వ్యాక్సిన్ చేసారు. పాడి రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు ఓఎస్ కృష్ణ, బాగప్ప శివ కుమార్, గోపాలమిత్ర లు ఆశోక్ రమేష్, శ్రీకాంత్ మరియు పాడి రైతులు, మాజీ సర్పంచ్ లు సంగారెడ్డి, విశ్వనాథ్ స్.యం.ఎఫ్ జి బ్యాంక్ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉష్ణం.. శీతలం పగలు భగ భగ... రాత్రి గజ గజ

-నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు

-రాత్రిళ్లు 17 డిగ్రీల చలి.. పగలు 31 డిగ్రీల ఉష్ణోగ్రతలు

-శివరాత్రికి ముందే భానుడి ప్రతాపం

-వాతావరణ మార్పులతో వ్యాధులు ప్రబలే అవకాశం

జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం ఓ వైపు పగటి ఉష్ణోగ్రతలు క్రమం గా పెరుగుతుండగా మరోవైపు రాత్రి వేళల్లో చలిగా లులు వీస్తున్నాయి. గత నాలుగు రోజులుగా వాతా వరణంలో అనూహ్య అసమానత లు కనిపిస్తున్నాయి. ఈ విధంగా భిన్న మైన వాతావరణ మార్పులతో ప్రజానీకం ఇబ్బందులు పడుతోంది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో వ్యాధులు సంక్రమించే అవకాశాలున్నా యని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దంచి కొడుతున్న ఎండలుసాధారణంగా మహాశివరాత్రి దాటితేనే వేసవి కాలం ప్రారంభమవుతుంది. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నంగా ముందే ఎండలు దంచికొడుతున్నాయి. అదేక్రమం లో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతోంది. నాలుగు రోజులుగా రాత్రిళ్లు 15 నుంచి 17 డిగ్రీల సెల్సియస్, పగటి సమయంలో 30 డిగ్రీల సెల్సి యస్ కు పైగా ఉష్ణోగ్రలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి ఎండలు దంచి కొడుతు న్నాయి.ఎండలు పెరగడంతో వ్యవసాయ పనులతో పాటు ఇతర పనులకు బయటికి వెళ్లేవారు జాగ్రత్తలు వహి స్తున్నారు. పరిస్థితులు ఇప్పుడే ఈ విధం గా ఉంటే ఏప్రిల్, మే నెలలో ఏ విధంగా ఉంటుం దోనని ఊహించుకుంటేనే భయమేస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు చలిగాలులు వీస్తున్నాయి. దీంతో రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతోంది. భిన్న వాతా వరణ పరిస్థితులతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు వాతావరణంలో వచ్చిన భిన్న మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యాధి కారులు హెచ్చరిస్తున్నారు. ఒక్కసారిగా మార్పులు రావడంతో పరిస్థితులకు ప్రతీ ఒక్కరూ అలవాటయ్యే వరకు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా చలి. వేడి తీవ్రతతో జలుబు, తల నొప్పి, జ్వరం, అలసట తదితర వ్యాధులు వస్తుం టాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే భిన్న వాతావరణ పరిస్థితులతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.



## పెద్దమ్మ తల్లి కృపతో అందరూ చల్లగా ఉండాలి

-నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం (ప్రజా జ్యోతి )



ఫిబ్రవరి 15: పెద్దమ్మ తల్లి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాతో ఉండాలని పెద్దమ్మ తల్లిని కోరుకున్నట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నాడు మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమంలో రాజిరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి నాలుగో వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా అమ్మవారి కళ్యాణం మరియు బోనాలకు హాజరైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు కామారెడ్డి సుభాష్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నెల్లి రాజు, తదితర నాయకులు కార్యకర్తలు ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ భారిన పడొద్దు





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్**
**-గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి**

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి )

రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. . ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్లు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతీ నెల తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు. ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు జిల్లాలో ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేయడం జరిగిందని 99 కేజీల గంజాయి,మత్తు పదార్థాలను సీజ్ చేయడం జరిగిందని దీని విలువ 19 లక్షలు ఉంటుందన్నారు. సమాజాన్ని బాగు చేయాలంటే అన్ని శాఖల సమన్వయం చాలా అవసరమని పేర్కొన్నారు జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, యాంటీ డ్రగ్ డిఎస్పి పుష్పన్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డి డబ్ల్యు ఓ, హైమావతి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేష్, విద్యా శాఖ నుండి హరీష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. . ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్లు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతీ నెల తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు. ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు జిల్లాలో ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేయడం జరిగిందని 99 కేజీల గంజాయి,మత్తు పదార్థాలను సీజ్ చేయడం జరిగిందని దీని విలువ 19 లక్షలు ఉంటుందన్నారు. సమాజాన్ని బాగు చేయాలంటే అన్ని శాఖల సమన్వయం చాలా అవసరమని పేర్కొన్నారు జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, యాంటీ డ్రగ్ డిఎస్పి పుష్పన్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డి డబ్ల్యు ఓ, హైమావతి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేష్, విద్యా శాఖ నుండి హరీష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ వల్ల సృజనాత్మక ఆలోచన శక్తి పెరుగుతుంది

**-పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి**





నారాయణఖేడ్:

సైన్స్ ఫెయిర్ వల్ల సృజనాత్మక ఆలోచన శక్తి పెరుగుతుంది అని విద్యార్థులకు కొత్త కొత్త ఆలోచనలు పుట్టుకోస్తాయని నెక్సస్ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి బి కిషన్ అన్నారు. శనివారం పట్టణంలోని నెక్సస్ టెక్నో స్కూల్ లో సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు కలిసి నిర్వహించారు. విద్యార్థులకు తల్లిదండ్రులు మరియు ఇతరులు సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు చూసి ఆనందించీ అభినందించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సైన్స్ అనేది విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రపు ప్రయోగాలు, పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు ప్రదర్శించే ఒక మంచి వేదిక. ఇది విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాత్మక ఆలోచన విధానం, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందించేందుకు సహాయపడుతుంది. ముఖ్యంగా విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ వల్ల ఉపయోగాలు,సృజనాత్మక ఆలోచన శక్తి పెరుగుతుంది.విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెరుగుతుందిక్రిటికల్ థింకింగ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెరుగుతాయి ప్రతిభను ప్రపంచానికి చాటుకునే అవకాశం లభిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘమేశ్వర్ భాస్కర్ జన్మదిన వేడుకలు



కొల్చారం( ప్రజాజ్యోతి )

ఆధ్యాత్మిక భావన కల్గిన సంఘ సేవకులు యువత ను సన్మార్గం వైపు నడిపిస్తున్న అందరివాడు జూలకంటి సంఘ మేశ్వర్ (కండక్టర్ )జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే యువకుడు చౌరిగారి భాస్కర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శనివారం నాడు స్నేహితుల బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఇరువురి కి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం ప్రవీణ్ ,నాగేందర్, పంతులు హరీష్,ఆనంద్ ,రఘు, చిన్న రాములు,సంజీవరావు, రాజేందర్,సంతోష్ ,చెన్నయ్య, వై కృష్ణ నాగరాజు, శ్రీనివాస్ ,రమేష్ శేఖర్,యాదగిరి, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఓ వరం లాంటిది..

**-మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్.**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 15:

అనారోగ్యం పాలై వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఓ వరం లాంటిదని మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ అన్నారు. శనివారం వెల్దుర్తి మండలం శేరిలా గ్రామానికి చెందిన చెంది పర్వతాలు అనారోగ్యానికి గురి కావడం వల్ల వైద్య ఖర్చుల నిమిత్తం, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ 25,800/- రూపాయల విలువగల చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో నాలాచెరువు కృష్ణ గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శివ్వంపేట లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

-ముఖ్య అతిధి హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:

శివ్వంపేట మండలంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి అన్ని గ్రామాల్లో సేవలాల్ చిత్రపటానికి పూల మానేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల రాజకీయ నాయకులు హాజరయ్యారు,నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై గిరిజనులు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్. శివంపేట తాజా మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ. భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు వై .రమణ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా,జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంతరావు బండారి గంగాధర్. భారత రాష్ట్ర సమితి ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్. సీనియర్ జర్నలిస్టు ఇసు గారి మల్లేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్. షేక్ అలీ. బిస్కుందు అంజయ్య. కమలయ్య గారి వెంకటేష్. ఇసారపు రాజు. ఈసారపు శ్రీనివాస్ గౌడ్. మహేష్ యాదవ్ బిజిలిపురం సత్తయ్య. లస్కరి ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు

## కొల్చారం లో భాజపా ఎమ్మెల్సి ల మద్దత్తు ప్రచారం



కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రం కొల్చారం లో మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఉపాద్యాయ ఏమ్మెల్సీ మరియు పట్టభద్రుల ఏమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం కొల్చారంకు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఏమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీలు సులోచన, పద్మావతీ మండల అధ్యక్షులు పంతులు హరీష్ , బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ వెల్మకన్న రాజేందర్ ,బిజెపి సీనియర్ నాయకుడు సంఘ మేశ్వర్ , మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ , బూత్ అధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు.

# వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయింతి వేడుకలు





కొల్చారం (ప్రజాజ్యోతి)

బంజారా ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ జయింతి 286 వేడుకలను కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కొల్చారం మండలంలోని వసురం తండా, సీతారాం తండా, అచ్చన్న పల్లి తాండ, సంగారెడ్డి తండ, చిన్న ఘనపూర్ తాండ, వరిగుంతం తాండ కు చెందిన గిరిజనులు భారీ ర్యాలీగా ఆధ్యాత్మిక భక్తి గీతాలను ఆలపిస్తూ నృత్య ప్రదర్శన చేస్తూ కొల్చారం మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ గఫర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కోనాపూర్ సంతోష్ రావు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి గిరిజనులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను కొల్చారం మండల కేంద్రంలో నిర్వహించే విధముగా ప్రభుత్వ స్థలమును చూడాలని గిరిజనుల పక్షాన తహశీల్దార్ కు విన్నవించారు. నియోజకవర్గ నాయకులతో పాటు మంత్రులతో ఈ విషయాన్ని చర్చించి భవన నిర్మాణం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. తదనంతరం బిఆర్ఎస్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కోనాపూర్ సంతోష్ రావు మాట్లాడుతూ ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గిరిజన తండాను గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడంతోపాటు స్వదేశీ విద్యను అభ్యసించడానికి గిరిజన విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కల్పించిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. కార్యక్రమంలో హరిచంద్ నాయక్, శ్రీనివాస్ నాయక్, పాండు నాయక్, వినోద్ నాయక్, రామ్ చందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన





-యాంటీనార్కోటిక్స్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డిఎస్పి పుష్పన్ కుమార్

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15

కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల , కళాశాలలో యాంటీనార్కోటిక్స్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి డిఎస్పి పుష్పన్ కుమార్ ,నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాము కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి తో కలసి శనివారం విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి పుష్పన్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో లభించే కల్లు వలన తాగిన వాళ్లకు దాని వలన కలిగే నష్టాల గురించి వివరించాడు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి వాడడం వల్ల యువతకు కలిగే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలపై వివరంగా విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రస్తుతం కొన్ని షాపుల్లో విద్యార్థులకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తూ వారిని బానిసలుగా తయారు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాన్ని చెప్పారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో ఉపయోగించే మార్ఫింన్ కోకోయిన్ వంటి వాటి వల్ల కలిగే దుష్ప్రయోజనమాలను వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా గంజాయి కానీ ఇతర మాదకదవ్యాలు తాగినట్టు అనుమానం వస్తే 1908 కి సమాచారం ఇవ్వగలరని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో భాజపా ఎమ్మెల్సీల మద్దతుగా ప్రచారం

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15

మండల కేంద్రంలో మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఉపాద్యాయ ఎమ్మెల్సీ మరియు పట్టభద్రుల ప్రచారంలో భాగంగా శనివారం కౌడిపల్లి లో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ సులోచన, పద్మావతి ప్రచారం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ మండల ఇంచార్జి వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మండల అధ్యక్షులు రాకేష్, నర్సాపూర్ సీనియర్ నాయకుడు అంజాగౌడ్, మండల కార్యదర్శి కృష్ణ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్ పాల్గొన్నారు.



# అవినీతి రహిత పాలన దిశగా మెదక్ నియోజక వర్గాన్ని ముందుంచుతా

- కమీషన్ ల కక్కుర్తితో విద్యార్థులను ముంచే ప్రయత్నం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- 2022-2023 సంవత్సర విద్యార్థులకు స్కాలర్ షిప్ ల మంజూరు
- ఉపముఖ్యమంత్రి తో పెండింగ్ లో ఉన్న 1 కోటి 70 లక్షల రూపాయల విడుదల
- మెదక్ జిల్లాలో 3 లక్షల 4 వేల మంది విద్యార్థులకు మోక్షం
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ (ప్రజాజ్యోతి )

అవినీతి రహిత పాలన దిశగా... మెదక్ నియోజక వర్గాన్ని ముందువరుసలో ఉంచుతానని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో దాదాపు 80 కళాశాల్లో 3 లక్షల 4 వేల మంది ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు 2022- 2023 సంవత్సరం గాను విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్ విషయమై ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ లకు కక్కుర్తి పడి పేద విద్యార్థులు చదువుకునేందుకు భయాందోళనమైన పరిస్థితిని కల్పించిన విషయం ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మెదక్ జిల్లాలోని పూర్తి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదే విధంగా మొత్తం మెదక్ జిల్లాలో బిసి, ఎస్సి కోటా క్రింద 3 లక్షల 4 వేల మంది విద్యార్థులకు 1 కోటి 70 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ అయినట్లు ఆయన పేర్కొన్నారు.



# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి(మాచారెడ్డి) ఫిబ్రవరి 15.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మా బంజారా సమాజానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు మరియు సంఘ సంస్కర్త. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లాలోని గుత్తి మండలంలో జన్మించారు. ఆయనను బంజారా సమాజం దేవుడిగా కొలుస్తాము జయంతిని ప్రతి సంవత్సరం గజ్యానాయక్ తండా,చంద్రునాయక్ తండా, చెరువు కొమ్ము తండాలలో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు యువకులు అందరము కలిసి సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ నిర్వహించి డీజే చప్పుళ్లతో బైక్ ర్యాలీతో ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారు ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసిన మహనీయుడు మా సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని సన్మార్గంలో నడిపించి, వారిలో చైతన్యాన్ని నింపారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటికీ బంజారా సమాజంలో మంచి మార్పులు వచ్చాయని తాండవాసులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మూడు తండాల పెద్ద నాయకులు యువకులు అందరూ పాల్గొన్నారు.




# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలంలోని గిరిజన తండాలలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శనివారం భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి బంజారా సంప్రదాయం ప్రకారం భోగ్ భండార్ సమర్పించి జగదాంబ మాత ,సేవలాల్ మహారాజ్, రామారావు మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసారు. బంజారా తండాలోని తండా ప్రజలు తండా నుంచి మండల కేంద్రం వరకు బంజారా పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహామనిషి సేవాలాల్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి జయంతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ జయంతిని ప్రభుత్వం అధికారికంగా



నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. వచ్చే సంవత్సరం నుంచి సేవాలాల్ జయంతికి ప్రభుత్వం పూర్తి సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో సేవాలాల్ ఆలోచనా విధానాలను పాటించడం ద్వారా మూఢనమ్మకాలను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.గిరిజన సంస్కృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు డాక్టర్ తపస్వి రామారావు మహారాజ్ చూపిన అడుగు జాడలో నడవాలి కొనియాడారు.ఈ కార్యక్రమంలో బంజారా తండా మాజీ సర్పంచ్ అరుణ-లింబ్య నాయక్, గిరిజన యువకులు నరేశ్,బన్సీ ఆయా తండాల గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న

-మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15:

శివ్వంపేట మండలంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి,వెంకయ్య తాండ లో సేవలాల్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు మాజీ ఎంపీపీ కల్లూరు రామకృష్ణ,కాంగ్రెస్ సినీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల రాజకీయ నాయకులు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగీలా ఆంజనేయులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీ శంకర్,చందర్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్ సింగ్ నాయక్,మహేష్ నాయక్,నరేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం..

-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య.



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 15

మండలంలోని ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా హనుమద్రి పావని, మండల విద్యాశాఖ అధికారి కావేటి ప్రతిమ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కర్రె భవాని, ఆర్డెడిగా అంగడిపేట శివాని మరియు ఉపాధ్యాయులుగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్క కాశ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక



రామారెడ్డి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర తుర్కకాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడే సాబ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా తుర్క కాశా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మహ్మద్ మోతి సాహెబ్ ,ఉపాధ్యక్షులుగా షేక్ యాదుల్ ప్రధాన కార్యదర్శి గా సయ్యద్ సర్దార్, కోశాధికారిగా సయ్యద్ అబ్దుల్,గౌరవ సలహాదారులుగా షేక్ వలి,సయ్యద్ మధార్ ను నియమించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ మోతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎస్కే బడే సాబ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా తుర్కకాశ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షాధుల్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్,రాష్ట్ర గౌరవ సలహాదారులు హై కోర్టు న్యాయవాది సయ్యద్ యమీన్ పాషా, నల్లగొండ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, షేక్ జాని మియ షేక్ లతీఫ్,సయ్యద్,సిలార్,పలువురు తుర్క కాశా కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద శాతం నివాస గుడిసె దగ్ధం మూడు లక్షలు ఆస్తి నష్టం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో రెండు నివాస గుడిసెలు ప్రమాద శాతం దగ్ధం అయిందని స్థానికులు తెలిపారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగయ్యడ రాజశేఖర్ మరియు సంగయ్యడ భాస్కర్ వీరిద్దరి నివాస గుడిసెలు దగ్గనమైనయని సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వారు అంటున్నారు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేదా అనేది మరి ఏదైనా ప్రమాదవశాతం జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి వారికి నివాస గృహాలు కల్పించాలని వారికి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు నివాస గుడిసెలు పూర్తిగా కాలిపోవడం జరిగింది వంటసామాగ్రి బట్టలు వివిధ వస్తువులు పూర్తిగా కాలి బూడిదయింది.

## షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం విజయవంతం.


**-428 యూనిట్ల రక్త సేకరణ.**

**-రక్తదాతలకు హెల్మెట్ల అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్.**

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తల సేమియా చిన్నారుల కోసం 428 మంది రక్తదాతలు ముందుకు వచ్చే రక్త దానం చేయడం కామారెడ్డి జిల్లా చరిత్రలో మొదటిసారిగా నిలిచిందని తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది ఉన్నారని,ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చునని రక్తదాతలు అందరికీ హెల్మెట్లను, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. 2023వ సంవత్సరంలో 186 యూనిట్లు 2024 లో 336 యూనిట్ల 2025లో 428 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శ నియమని అన్నారు.ఈ



కార్యక్రమంలో రక్తదాన శిబిర సమన్వయకర్త డాక్టర్ బాలు,గంప ప్రసాద్,జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్,టౌన్ యూత్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,డాక్టర్ వేదప్రకాష్, వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, కుంభాల లక్ష్మణ్ యాదవ్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న విద్యార్థి నాయకులు PDSU-TSP.

ప్రజా జ్యోతి ప్రతినిధి,ఫిబ్రవరి 15.

కామారెడ్డి జిల్లా పిట్లంమండలం, పెద్ద కొడపగల్ బాలుర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలను శనివారం రోజున పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్ పరిషత్ మావురం శ్రీకాంత్ సందర్శించారు.వారు విద్యార్థులతో మమేకమై వారికి ఎటువంటి సమస్యలు ఉన్న విద్యార్థి నాయకులుగా మేము మీ వెంటే ఉన్నామంటూ వారితో మాట్లాడుతూ, మీకు ఆహార నాణ్యతలో లోపాలు గాని, కాలకృత్యాలు తీర్చుకోవడంలో గాని,నీటి సమస్యలు గానీ రెగ్యులర్ మెనూ ప్రకారం మీకు భోజన వసతులను అందిస్తున్నారా లేదా అని అడగగా, పిట్లం %ంఎ% బాలుర వసతి విద్యార్థులు మాకు కాలకృత్యాలు తీర్చుకునే విషయంలో, పులిహోర పప్పు చారు పులుసు అసలు బాగోలేదని తాము ఎన్నిసార్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కి చెప్పినప్పటికీ వాయిదా వేసుకుంటూ విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నారని తమ ఆవేదనను పి డి ఎస్ యు బాలరాజ్ టి ఎస్పీ మావురం శ్రీకాంత్ లకు విద్యార్థులు తెలియజేశారు. పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు ఉన్న ఇబ్బందికర



పరిస్థితులను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తూ ఈ సమస్యలకు కారణమైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## అనారోగ్యంతో రికార్డ్ అసిస్టెంట్ మృతి



నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సాయబ్ హుస్సేన్(52) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంభ సభ్యులు తెలిపారు.మృతుడు మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన వారు.ఇతను లింగంపేట్ లోని తన అత్తగారింటిలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.మృతును అంత్యక్రియలు లింగంపేట్ లోనే నిర్వహించారు.అంత్యక్రియలకు గోపాల్ పెట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాంరెడ్డి, సీఆర్పీ రాజు తో పాటు ఉపాధ్యాయుల బృందం హాజరై సంతాపం వ్యక్తంచేశారు.

## అల్లనేరేడు కొమ్మ కోసం వెళ్లి అనంత లోకాలకు

తాడ్వాయి ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి



దేవయిపల్లి గ్రామానికి చెందిన కుర్మా మల్లయ్య (48) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి పెళ్లి పందిరి కొమ్మ కొట్టడానికి వెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవయి పల్లి గ్రామం మల్లయ్య అనే వ్యక్తి తన కులస్తుని కూతురు పెళ్లి కి అల్లనేరేడు కొమ్మ తీసుకురావడానికి బ్రహ్మాజీ వాడి శివారుకు జగన్ అనే వ్యక్తితో వెళ్ళాడు. చెట్టుకొమ్మ కొట్టే ప్రయత్నంలో చెట్టు మీద కరెంటు తీగలు ఉండడంవల్ల చెట్టుకొమ్మ కరెంటు తీగకు తగిలి తెగిపోవడంతో మల్లయ్య అనే వ్యక్తి పై పడిందని అందువల్ల విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మరణించడం జరిగింది తెలిపారు. మృతుని భార్య కిష్టావ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారని ఎస్సై తెలిపారు.

# ఘనంగా శ్రీ ఆర్యభట్టు జూనియర్ కళాశాల వార్షికోత్సవం






**– ముఖ్య అతిథిగా తిమ్మయగారి సుభాష్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల మొదటి వార్షికోత్సవానికి ప్రముఖ సంఘ సేవకుడు తిమ్మయగారి సుభాష్ రెడ్డి హాజరైనట్లు కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ గురువేందర్ రెడ్డి తెలిపారు. శ్రీ ఆర్యభట్టు జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం లక్ష్మీదేవి గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తిమ్మయగారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రణాళికను ఏర్పాటుచేసుకోవాలని, ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. శ్రీఆర్యభట్టు, కౌటిల్య కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు చెందినటువంటి విద్యార్థులు జె ఈ ఈ, ఎన్ ఈ ఈ టి , ఈ ఏ పి సి ఈ టి వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ పోటీ కనబరుస్తున్నారని, ఐపిఈ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. శ్రీ ఆర్యభట్టు కళాశాల విద్యార్థులు విద్యతోపాటు మానసికంగా ధృడంగా ఉండటం కోసం కళాశాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఇటువంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారుని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆటలు, పాటలు ముఖ్య అతిథి, అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో ఉల్లాసంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రములో శ్రీ ఆర్యభట్ట కళాశాల ప్రిన్సిపల్ హన్మంతరావు, కౌటిల్య ప్రిన్సిపల్ నరేష్ గౌడ్ , మంగీర డిగ్రీ , పి.జి ప్రిన్సిపల్ సత్యనారాయణ, పి టి ఆర్ ఎస్ ప్రిన్సిపల్ విజయ్కుమార్ , కళాశాల డైరెక్టర్ మధుసూధనరెడ్డి , కో ఆర్డినేటర్ రవి, వైస్ ప్రిన్సిపల్స్ సురేష్ రెడ్డి, వెంకటేష్, లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పట్టించుకోరా

**– చనిపోయిన సిఆర్పిలకి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.**

**– ప్రభుత్వం ఇచ్చిన హామీ నెలబెట్టుకోవాలి**

**– సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.**

మెదక్ జిల్లా చెగుంట మండలంలో సిఆర్పిలుగా విధులు నిర్వహిస్తున్న రమేష్ నాయక్, ఎర్ర శ్రీనివాస్ విధులలో పాల్గొంటు స్థానిక మండల వనరుల కేంద్రానికి వెళుతూ అనుకోని సంఘటన రూపంలో ఆటో వెనుక నుంచి బలంగా ఢీకొనడం వల్ల సిఆర్పి రమేష్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీనివాస్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మరణించడం జరిగినదన్నారు. ప్రభుత్వం చనిపోయిన వారికి 20 లక్షల ఎక్స్ గ్రేసియా, కుటుంబం లో ఒక్కరికి ఉద్యోగము ఇవ్వాలన్నారు. విద్యా శాఖ సమగ్ర శిక్ష లో ఉన్న వేలాది ఉద్యోగుల పరిస్థితి వెట్టి చాకిరీ లో మునిగిపోయింది అన్నారు. గత ప్రభుత్వం లో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన అప్పుడు ఇచ్చిన మాట కు న్యాయం నాయకులు న్యాయం చేయడం లేదన్నారు. ఈ ప్రభుత్వం గత రెండు నెల క్రితం 29 రోజులు సమ్మె చేసిన ఈ ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు పే స్కేల్, ఆరోగ్య బీమా హామీని, ఎక్స్ గ్రేసియా లాంటి హామీ ఇచ్చి మాట నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ఈ ప్రజా పాలనా లో మంత్రుల సబ్ కమిటీ, ఎమ్మెల్సీ కోదండరాం కు, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి , ఎస్పిడి కి మా ఉద్యోగుల కి ఇచ్చిన హామీ పై త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు.ఐ- ఫోటో రైట్ అప్ : మృతి చెందిన వారి ఫోటోలు ( ఫైల్ )



# తెలంగాణ పశుగాణభివృద్ధి సంస్థ నిజామాబాదు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాం

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.**



కామారెడ్డి మండలంలోని లింగాపూర్ గ్రామంలో శనివారం తెలంగాణ పశుగాణభివృద్ధి సంస్థ నిజామాబాదు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆవులు గేదెలు ఏవైనా కట్టనిచో వాటిని పరీక్షించి గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స అందించడం జరిగిందనీ, లింగ నిర్ధారిత వీర్యము గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ లింగ నిర్ధారిత వీర్యము వాడడం వలన 90 శాతం ఆడదూడలు మాత్రమే జన్మిస్తాయని తెలిపారు. దీనికిగాను రైతు వాటా 250 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యము వాడిన చూలు కట్టకపోతే రైతు వాటా 500 రూపాయలు రైతు అకౌంట్ లో తిరిగి జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో దాదాపు 61 గేదెలు, 21 ఆవులు చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పశువైద్యాధికారి డాక్టర్ రవికిరణ్ , డాక్టర్ అనిల్ రెడ్డి, డి ఎల్ డి ఏ సూపర్వైజర్ కృష్ణ , పాలకేంద్రం అధ్యక్షులు :మంచాల రాజు, కార్యదర్శి సంజీవరెడ్డి, వి ఏ మోహిన్, గోపాల మిత్రులు శ్రీనివాస్ , బాలయ్య , మహిపాల్ రెడ్డి,బ్రహ్మం, బాబాగౌడ్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్కే కళాశాలలో సంత్ సేవాలాల్ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.**

వీ ఆర్కే జూనియర్ కాలేజీ కామారెడ్డి లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహించారు. (15 ఫిబ్రవరి 1739 – 4 డిసెంబర్ 1806) బంజారాల ఆరాధ్య దైవం అతను ధర్మంగా జీవించడంలోని గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్త , సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు, క్షేత్రధర్మాన్ని రక్షించడం లాంటి అనేక కార్యక్రమాలు చేసారని తెలిపారు. ఈ కార్యకమంలో ఆర్కే గ్రూప్ సీఈవో డా. జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ శంకర్, నవీన్, దత్తాత్రి, శివాజీ రావు, ధనంజయ్, సంగమేశ్వర్, సుభాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా అక్కాపూర్ గ్రామంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ




**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) ఫిబ్రవరి 15.**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో మరి ఎన్నో జన్మదిన కార్యక్రమాలు జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతల బుచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ రాజలింగం, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కురుమ చంద్రన్, గోపాల్ రెడ్డి, చిన్న దేవయ్య, యుగంధర్, పగడాల దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జీవితం పై విరక్తి చెంది వ్యక్తి మృతి

**రామారెడ్డి ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన ధరణి నరసింహులు అలియాస్ నరసయ్య (44) కులము కుర్మా, గత మూడు సంవత్సరాలు క్రితం ఇల్లు నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది, తన ఇంట్లో ఫ్యాన్ కు త్రాడుతో ఉరివేసుకొని చనిపోయాడు,అతని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రవీందర్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ రీ సర్వే

నాగిరెడ్డి పేట్,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనని కుటుంబాల వివరాలను ఈ నెల 16 నుండి 28 వరకు నమోదు చేసుకోవచ్చునని ఎంపీడీఓ ప్రభాకర్ చారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో,ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 కు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు తెలియజేయవచ్చని,లేదా ప్రభుత్వ వెబ్ సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఐ

# బషీరాబాద్ మండల్ విద్యాధికారిగా దూస రాములు

బషీరాబాద్ ఫిబ్రవరి 15ప్రజా జ్యోతి



బషీరాబాద్ మండలం విద్యాధికారి గా దూస రాములు బాధ్యతలు స్వీకరించారు. వీరు జిహెచ్ఎం గా జడ్.పి.హెచ్.ఎస్ మంతటి పాఠశాలలో పనిచేయుచున్నారు. ఇక్కడ విధులు నిర్వహించినటువంటి ఎంఈఓ సుధాకర్ రెడ్డి పదవీ విరమణ కారణంగా ఏర్పడిన ఖాళీ స్థానంలో డి రాములు ను జిల్లా విద్యాధికారి శనివారం రోజు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది. ఈ సందర్భంలో బషీరాబాద్ మండల్ విద్యాధికారి దూస రాములు మాట్లాడుతూ మండల్ విద్యాధికారిగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు విద్యార్థులకు మెరుగైన విద్యను, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయుల సమయ పాలన పై దృష్టి సాధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏ సమస్య ఉన్న సకాలంలో పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేస్తానని అన్నారు. నూతనంగా బషీరాబాద్ మండల్ ఎంఈఓ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బషీరాబాద్ టిఎస్ పి ఆర్ టి యు సంఘ అధ్యక్షుడు నరసింహారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ సంఘం అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యాయులు శేషగిరి, రవికాంత్ పలు ఉపాధ్యాయ సంఘాలు టీచర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అలుపెరగని సేవకుడిగా డాక్టర్ సంపత్ కుమార్

**-అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు**

**-వేలాది అభిమానుల మదిలో స్థానం సంపాదించుకున్న వీరాభిమాని**

**-వైద్య వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సంపత్ కుమార్ కు జన్మదిన వేడుకలు**

తాండూర్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :-







తాండూర్ నియోజకవర్గంలోని ఏ పల్లెకు వెళ్లిన డాక్టర్ సంపత్ కుమార్ ఎవ్వరు అని అడిగిన తెలియని వ్యక్తులు అంటూ ఉండరు అనేది జగమెరిగిన సత్యం. ఎంతోమంది అభిమానులు రాజకీయ నాయకుల మననాలు పొందిన డాక్టర్ సంపత్ కుమార్ 59వ జన్మదిన వేడుకలు తాండూర్ పట్టణంలోని ఆయన నివాసములో ఘనంగా జరుపుకొనున్నారు. ఓ వైద్యుడిగా పరిచయమైన ప్రజలకు వీరాభిమానిగా నిలిచిపోయాడు డాక్టర్ సంపత్ కుమార్. తాంద్ర పట్టణంలో శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ ను నిర్వహిస్తూ ఎంతోమంది రోగులకు వైద్య సేవలు అందిస్తూ తనకు తోచిన సహాయం చేస్తూ ముందుకు వెళ్లాడనే పేరు ప్రఖ్యాతలు సొంతం చేసుకున్నాడు. తాండూర్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు సైతం డాక్టర్ సంపత్ కుమార్ ఓ వైద్యుడిగానే పరిచయాలు ఏర్పరచుకున్నాడు. రాజకీయ నాయకుడిగా తనదైన శైలిలో ముద్ర రాజకీయ చరిత్రలోని ఆలు పెరగని నాయకుడిగా ముందుకు వెళుతూ గల్లి నుండి ఢిల్లీ దాకా పరిచయాలు ఏర్పాటు చేసుకున్నాడు డాక్టర్ సంపత్ కుమార్. రాజకీయాలలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా జడియకుండా భయపడకుండా ముందుకు వెళ్లడమే ఆయన నైజంగా రాజకీయ ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్తున్నాడు.. తాండూరు పురపాలక చరిత్రలోనే కని విని ఎరగని రీతిలో విజయాన్ని సొంతం చేసుకొని హౌరా అనిపించుకున్నాడు డాక్టర్ సంపత్ కుమార్. తాండూరు మున్సిపల్ పీఠాన్ని అధిరోహించడానికి తగిన బలం లేకపోయినా కూడ ఎవరి సహాయం లేకుండానే తన భార్య సునీత సంపత్ కుమార్ ను చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టిన ఘన చరిత్రను ఆయనకు సొంతం చేసుకున్నాడు. ఇదివరకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూడా ఢిల్లీ రాజకీయాలపై మంచిపట్టున్న డాక్టర్ సంపత్ కుమార్ ఎమ్మెల్యే స్థానంపై గురిపెట్టి ఆఖరి క్షణంలో ఎమ్మెల్యే పీఠాన్ని వదులుకున్న రాజకీయ చరిత్ర ఆయనకు ఉంది. ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ ది ఏ పాజిటివ్ రక్తం కావడంతో ఎంతోమంది గర్భిణీ స్త్రీలు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ఆపద్బాంధవుడుగా నిలిచాడు. తన వయసు 56 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కూడా 158 సార్లు రక్తదానం చేసి తనకు తానే సాటి అన్నట్లు నిరూపించుకున్నాడు. ఓ మాటలు చెప్పాలంటే ఏమిటి ఇంకా ఎన్నిసార్లు రక్తదానం చేస్తారు అని పలకరిస్తే చాలు తనూ 200కు పైగా వ్యక్తులకు రక్తదానం చేయాలన్నదే తన లక్ష్యమని చెప్తాడు. తాండూరు చరిత్రలోనే మరెవ్వరికీ కూడా సాధ్యం కానీ చరిత్రను తన సొంతం చేసుకోవాలన్నదే తన ముందున్న లక్ష్యం అని చెప్తున్నాడు డాక్టర్ సంపత్ కుమార్ తను ఆరోగ్యంగా ఉన్నాను కావుననే అనారోగ్యంతో ఉన్న రోగులకు సహాయం చేస్తున్నానని కరాకండిగా చెప్తున్నాడు. సహాయం చేసే గుణం ఎలాంటి పరిచయం లేని వ్యక్తి తన వద్దకు వచ్చి సార్ మాకు ఆర్థికంగా సహాయం చేయండి ఆపదలో ఉన్నాం అని అడిగితే చాలు తోచినంత సహాయం చేసే గుణం ఆయనలో కనిపిస్తుంది. ఎవరి ద్వారా వచ్చావు ఎవరు నీవు ఏ ఊరు నీది అని అడగకుండానే సహాయం చేద్దామనే మనస్తత్వంతో సహాయం కోరిన వ్యక్తులకు తోచినంత సహాయం చేసేందుకు డాక్టర్ సంపత్ కుమార్ ముందుంటారు అనేది అందరికీ తెలిసిన విషయమే అని చర్చించుకుంటున్నారు. బెదిరింపులకు జడియని వ్యక్తిగా ముందుకు ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా భయపడే తత్వం ఆయనలో ఏమాత్రం కనిపించదు. శత్రువు నైనా తనవైపు మళ్లించుకునే గుణం ఆయనలో కనిపిస్తుంది. ఎంతోమందికి ప్రాణం పోసిన డాక్టర్ సంపత్ కుమార్ సాధారణ వ్యక్తి గానే కనిపిస్తాడు. రాజకీయంగా ఎవరు బెదిరింపులకు పాల్పడిన తనకు తానే సాటి అన్నట్లు హుందాతనాన్ని ప్రదర్శిస్తూ ముందుకు వెళ్తున్నాడు బీవిజీ ఫౌండేషన్ ఏర్పాటుతో అనేక సేవా కార్యక్రమాలు తన తల్లిదండ్రుల పేరు పై వచ్చే మూడు అక్షరాల పేరుతో స్థాపించిన బివిజి ఫౌండేషన్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంతోమంది కి సేవలు అందించారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయంతో పాటు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ఫౌండేషన్ ను ముందుకు నడిపిస్తున్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగాజరుపుకున్నారు

మోమిన్ పెట్ ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి)

మోమిన్ పేట్ మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని గిరిజన బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఆ మహనీయుడు చూపిన ఆదర్శ మార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సర్దార్ రవీందర్ మోహన్ రామ్ సింగ్ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు



# అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలి

## సూపర్వైజర్ పుష్పలత

**మోమిన్ పేట్. ఫిబ్రవరి 15. (ప్రజాజ్యోతి):**



అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు, ఆయాలు పరిశుభ్రత పాటించి చిన్నారులకు తల్లిదండ్రులను మరిపించే విధంగా వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పలత సూచించారు. శనివారం మోమిన్ పేట మండలం దుర్గంచెర్వు గ్రామ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులు, గర్భిణీలు, బాలింతల కొరకు అంగన్వాడీ కేంద్రాలలో వారికి అవసరమైన నాణ్యమైన పౌష్టికారాన్ని సరఫరా చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, కాబట్టి పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా ఉండాలంటే అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు సమయానికి గుడ్లు, పప్పు దినుసులు, మిల్లెట్ మాల్ట్, మురుమురాలు, భోజనానికి అవసరమైన ప్రతి సరుకు కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. కాబట్టి పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అదిస్తూ రోజు వారి ఎదుగుదల గురించి వారి విద్యాబోధనకు సంబంధించి ఆటపాటలతో వారి భవిష్యత్తు ఇక్కడినుండే



పునాదిలాగా ప్రారంభమవుతుందని అన్నారు. కావున కేంద్రాలలో పనిచేసే టీచర్లు ఆయాలు పిల్లల పట్ల ఆప్యాయతగా చూసుకుంటూ ఉంటే వారి తల్లిదండ్రులను మరిపించేలా చూసుకునే బాధ్యత మీపై ఉందని గుర్తు చేశారు. ప్రతిరోజు వారికి అందించే పౌష్టికాహారం రుచికరంగా తయారు చేసి అందించాలని తెలిపారు. అలాగే పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచి నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రాములమ్మ, ఆయాలు అనుసుజ, లక్ష్మీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**-హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**-తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

**-పలువురు గిరిజన నాయకులు**

**తాండూర్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి:-**

గిరిజనుల అరాధ్య దైవంగా కొలిచే శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ ఓ గొప్ప సంఘసంస్కర్త అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ సమీపంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతినిపురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం కోసం ప్రతి నియెజకవర్గనికి రూ 2.84 లక్షల రూపాయల నిధులు కేటాయించాడం జరిగిందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు.గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించిన గిరిజనమహిళలు బంజారా వేషధారణలో వచ్చి నృత్య ప్రదర్శనలు చేసి ఆట పాటలతో ఘనంగా స్వాగతం పలికిన బంజారా ఆడపడుచుల కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బంజారా సోదరులకు పెద్ద పీఠ వేస్తూ బంజారా ఆరాధ్య దైవంగా కొలిచే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం మరిచిపోని ఘటమన్నారు.తాను తాండూర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరమే తాండూరులో బంజారా భవన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలోనే తాండూర్ లో బంజారా భవన్ నిర్మించి అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ సమస్త జీవకోటి మాతృరూపంగా భావించే అమ్మ భవాని మాతను పూజించే గిరిజనులకు అన్ని మంచే జరగాలని గుర్తు చేశారు.సంత్ సేవాలల్ మహారాజ్ యావత్తు బంజారా సోదరులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన గొప్పమహానుభావుడని కొని ఆడారు.జంతుబలి,మద్యపానం ధూమపానంకు వ్యతిరేకంగా బోధనలు చేసి ఎంతో మంది గిరిజనుల సత్ప్రవర్తనలో నడిపిన ఆదర్శ పురుషుడు సేవాలాల్ మహారాజ్ అని చెప్పారు.భవిష్యత్తు తరాలలో యువత సేవాలాల్ మహారాజ్ అడుగు జాడల్లో నడవాలని యువతకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ సునీత, గిరిజన నాయకులు పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి దారాసింగ్, తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్, భూకైలాస్ వ్యవస్థాపకుడు వాసు పవర్ నాయక్,రమ్యా నాయక్,నియోజకవర్గ గిరిజన నాయకులు, బంజారా సోదరులు, అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**బొంరాస్ పెట్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పెట్ మండల కేంద్రంలో శనివారం రోజు బంజారాల ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఎన్నారై తుకారం నాయక్ సహకారంతో మండల పరిధిలోని గొర్ సేన నాయకులు, బంజారా అర్చకులు, తండా నాయకులు యువకుల ప్రోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి భూలక్ష్మి అమ్మ చౌరస్తా వరకు డీజీలతో, భక్తి పాటలతో, ఆటపాటలతో సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని క్రేన్ సహాయంతో పూలమాల ధరించి రంగు ఆర్భాటలతో జయంతి ఉత్సవాలను నిర్వహించుకున్నారు. మండలంలోని అనేక తండాల నుండి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అనేక తండాల నుండి వచ్చిన నాయకులు ఇలాగైనా గుడి నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని పొందడానికి అధికారులకు అర్జీలు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశీ నాయక్, రాజేందర్, శంకర్ మహారాజ్, నరసింహ నాయక్, యువకులు మహిళలు, తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెగిపడిన కరెంటు వైర్ పట్టించుకోని లైన్మెన్.

**- ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు...?**

**- ప్రాణాలు పోతే తప్ప స్పందించరా...?**

**ధారూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో శనివారం సాయంత్రం 4:30 గంటల సమయంలో పాఠశాల విద్యార్థులు ప్రజలు వస్తున్న సమయంలో కరెంట్ వైరు గాలికి తెగి సీసీ రోడ్ పై పడింది.గ్రామ ప్రజలు లైన్మెన్ వెంకట రాములు కు ఫోన్ చేసిన స్పందించ లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండవలసిన లైన్మెన్ ఎప్పుడు అందుబాటులో ఉండడని ప్రజలు అంటున్నారు.గ్రామంలో హెల్పర్ గా పనిచేస్తున్న పాండు తప్ప ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు అంటున్నారు.



## వికారాబాద్ పట్టణం ఆలంపల్లి కి చెందిన BRS పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు మంచన్ పల్లి సురేష్

మోమిన్పేట్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)



అనారోగ్య కారణంతో హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి సురేష్ గారిని పరామర్శించిన వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారుసురేష్ గారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా





కోహెడ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):

మండలంలో లంబాడీ గిరిజనులు సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అడ్వకేట్ బానోతు లింగము నాయక్ ఆధ్వర్యంలో, మండల పరిసర తండాల గిరిజన కుటుంబాలు ర్యాలీగా చేరుకుని, మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో వేడుకలు నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు చూపిన మార్గం ఆదర్శనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు స్వామి, బిక్య నాయక్, దేవేందర్, సక్రు నాయక్, బద్రు నాయక్, జగ్మల్ నాయక్, మోహన్, సురేష్, సాంబయ్య, తిరుపతి, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





**-నేటితరం యువత సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలి**

**-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

బషీరాబాద్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి

నేటితరం యువత సేవాలాల్ మహారాజ్ అడుగుజాడలో నడవాలని ఎమ్మెల్యేబుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కుపన్ కోట్, కోర్విచెడ్, బషీరాబాద్ మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ముందు సాంప్రదాయం ప్రకారంగా ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజు చూపించిన సన్మాన మార్గంలో నేటి యువత నడవాలని యువతకు పిలుపునిచ్చారు. బంజారా నాయకులకు యువకులకు దశా దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనాన్ని విశిష్టను తెలియజేయడానికి సంతు సేవాలాల్ మహారాజ్ జన్మించాడని చరిత్రకారులు చెబుతుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి ,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ధారాసింగ్, శంకర్ రెడ్డి, డైరెక్టర్ నరేష్ రాథోడ్, నరేష్, మునీర్ ,నరేష్ చౌహన్, పవన్ ఠాకూర్, సిద్దు, తాసిల్దార్ వెంకటేష్ , ఎస్సై శంకర్, మాజీ సర్పంచులు, శ్రావణ్, భీమప్ప, మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు బంజారా నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దిర్సంపల్లి తండా లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవం

**- పాల్గొన్న బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్**

పరిగి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):



దోమ మండలం దిర్సంపల్లి తండా లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన సందేశం జాన్ జో  ఛన్ జో పచ్ మంజో ముందు తెలుసుకొని పరిశీలించిన తర్వాత నమ్ము అని అన్నారు. సొతర్ దియో సొత్తా లాగడో తన దీపం తానే వెలుగించుకోవాలి వేరే ఎవరు వచ్చి వెలుగించారు సింధు, హరప్ప, మొహంజాదరో నిర్మాతలము మన చరిత్ర ను విదేశీ ఆర్యులు ధ్వంసం చేశారు మళ్ళీ మన చారిత్రను మనమే నిర్మించుకోవాలి ఎవరి దగ్గర గులామి చెయ్యకండి అని తెలుపుతూ, గోర్ బంజారాలు అందరు ఎకమై ముందుకు సాగాలి అప్పుడే ఢిల్లీ కోట పై జెండా ఎగారావేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులునేనావత్ హరినాయక్, బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్‌లి, గ్రామ పెద్దలు, దేవుసింగ్ నాయక్, నర్సింగ్ నాయక్, హన్మ్యానాయక్, సోమ్లా నాయక్, శివ నాయక్ దేవా నాయక్, తులసిరాం నాయక్, జివిఎస్ మండల అధ్యక్షులు సునీల్ నాయక్, యూవజన సంగా నాయకులు బద్రి నాయక్, అర్జున్, యూవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ-పరిగి శాఖ ఆధ్వర్యంలో....సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు

పరిగి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్ అధ్యక్షన సంత్ శ్రీశ్రీశ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డా.జె.శంకర్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు. బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారని అన్నారు. అదేవిధంగా ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్  మాట్లాడుతూ ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని అన్నారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారని సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశారని తెలిపారు. తన జాతి వారిని విదేశీ పాలకుల నుంచి కాపాడిన ఘనుడు. అందుకే నేడు బంజారా జాతి ఆయన జయంతిని జరుపుకుంటుందని చెప్పారు, శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరులోనే సేవా అనే పేరు ఉంది కావున నిత్యం ఈ సమాజ శ్రేయస్సు కోసం అభివృద్ధి కోసం సేవ మార్గాన్ని ఎన్నుకోవాలని ఆయన అడుగుజాడలు నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ ఐక్యమత్యంగా ఉండి సాంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే ఇలాంటి దైవ కార్యక్రమాలు జరుపుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు.  ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, ఏబీవీపీ కార్యకర్తలు హాస్టల్ కన్వీనర్ ధనరాజ్, సేవేంద్రనాథ్, హరికృష్ణ, నవీన్, మహేష్, ప్రవీణ్ యువకులు, తుదితులు పాల్గొన్నారు.

# గోరిగడ్డ తండాలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి





- నీతి నిజాయితీ, నమ్మకానికి మారుపేరు గిరిజనులు
- గిరిజనుల మధ్య రాజకీయ విభేదాలు సృష్టించరాదు
- గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి
- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

పరిగి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గొరిగడ్డ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ జయంతి సందర్భంగా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలోని చేర్చాలని అన్నారు. నేటి తరానికి సేవలాల్ జీవిత చరిత్ర ఆదర్శమన్నారు కాబట్టి ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంలోకి చేర్చాలని ఆయన అన్నారు. గిరిజన సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. అజ్ఞానంలో ఉన్న తోటి గిరిజనుల విజ్ఞానం వైపు నడిపించిన వ్యక్తి తండాలను శిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని చెప్పిన వ్యక్తి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి మద్యపానాన్ని సేవించకూడదు జంతువులు బలిని చేయకూడదు అని గిరిజనులను సూచించిన వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు అని అన్నారు. శ్రీ సంత సేవలల్ మహారాజ్ కేవలం బంజారాల సమాజానికి కాకుండా మొత్తం గోర్ ధర్మానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అహింస ప్రతి అధికగా తీసుకొని హింసను పాపమని మత్తు పదార్థాలు మరియు ధూమపానం శాపమని హెచ్చరించారు. కులమత వర్గ విభజనులను నిర్మూలించి సమాజంలో సమానత్వానికి కృషి చేశారు. బంజారాల పరువు ప్రతిష్టను పునరుద్ధరించారు. శ్రీ సంత సేవలల్ మహారాజ్ బోధనలు అలాగే వారి సిద్ధాంతాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని సేవాలాల్ జయంతి సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారాలకే కాదు యావత్ భారతదేశానికి ఆరాధ్య దైవం ధర్మానికే ఆయన చాటి చెప్పారు. అని వికారాబాద్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఈ ఉత్సవం గిరిజనుల ఆత్మగౌరాన్ని పెంపొందించిన సమాజంలో ప్రతి వర్గానికి సేవాలాల్ మహారాజు యొక్క ఆధ్యాత్మిక సామాజిక విశిష్టతను చాటి చెప్పేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గోర్ శిక్వాడి అంబర్ సింగ్ నాయక్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, సంతోష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బలరాం నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, తులసిరామ్ నాయక్, మాజీ సర్పంచ్ బాబు నాయక్, బాలాజీ, నాయకులు అంగూర్, కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంచందర్, లాలూ నాయక్, తండావాసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ప్రశాంతత

- వాలీబాల్ ఫైనల్ విజేత కొర్విచెడ్ (గని)
- వాలీబాల్ టోర్నమెంట్ విజేత జట్టులకు ట్రోఫీలు అందజేసిన
- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి

అనునిత్యం విధులలో నిమగ్నమై ఉంటున్నాం క్రీడలతో మానసిక ప్రశాంతత శరీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. ఈసందర్భంలోఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకులు వారి నైపుణ్యం ఎవరి ప్రతిభ ఏ విధంగా ఉంటుందో ఇటువంటి క్రీడల్లో తెలుస్తుందని అన్నారు.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని కోర్విచెడ్ గ్రామంలో శ్రీశ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ జయంతి సందర్భంగా సర్పంచ్ సునీత సేవ్యా నాయక్ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో 10 జట్లు పాల్గొనడం జరిగింది ఈ పోటీలో యువత నువ్వా నేనా అన్నట్టు పోటాపోటీగా సెమీఫైనల్ , ఫైనల్ వరకు వచ్చిన టీమ్లు ఫైనల్ కు కుపన్ కొట్, వర్సెస్ కోర్విచెడ్ (గని) పోటీ పడగా కోర్విచెడ్ గని మొదటి బహుమతి, రెండో బహుమతిగా కుపన్ కొట్ విజేత నిలవడం జరిగింది, గెలుపొందిన టీమ్లకు బహుమతులు అందజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, ఎన్పైస శంకర్ శంకర్ రెడ్డి, మునీర్, హనుమంతు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న యువకులు



జగదేవపూర్:ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి)

అమ్మనాన్నలు మరణంతో ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారు...మేమున్నామని గ్రామ ఎస్సీ కాలనీ యువకులు ముందుకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు ఇటిక్యాల గ్రామ ఎస్సీ కాలనీ యువకులు. జగదేవపూర్ మండలంలో ఇటిక్యాల గ్రామానికి చెందిన యేసు, సౌమ్య గత ఏడు నెలల క్రితం అప్పులు, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇద్దరు పిల్లలు శివన్స్, శ్రేయన్స్ అనాథలుగా మారారు. ప్రస్తుతం పెద్దనాన్న రాజు అనాథలు బాగోగులు చూసుకుంటున్నారు. శనివారం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ చిట్టి యూత్ సభ్యులు తలకొంత జమ చేసి రూ. 45 వేల ఆర్థిక సహాయం పిల్లలకు అందించారు. యువకుల మానవత్వానికి గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ అనాథ పిల్లలను ఆదుకోవడానికి మానవతా మూర్తులు ముందుకు రావాలని కోరారు. అనాథ పిల్లలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మల్లేశం, చంద్రయ్య, ప్రభాకర్, రమేష్, కుమార్, నర్సింగరావు, గణేష్, నర్సింలు, మల్లేశం, హేమంత్, కనకయ్య, భూమయ్య, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు అండగా ఉండే వ్యక్తి జగ్గు మల్లారెడ్డి

- బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి



సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఉమ్మడి మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి కి మద్దతుగా తెలుపుతున్నట్లు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి తెలిపారు. కొంత మంది పదవులను అడ్డుపెట్టుకొని వ్యాపారాలు చేస్తున్నారు, కానీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లా రెడ్డి మా టీచర్ లకు అండగా నిలబడే వ్యక్తి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి మెదక్ కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి కి మద్దతుగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. జగ్గు మల్లారెడ్డి ఎల్లవేళలా, అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. టీచర్ల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ సంఘం ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సికిందర్, సంపత్, సత్యం, వెంకటేష్, తదితరులున్నారు.

## మందకృష్ణ మాదిగ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



రాయపోల్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి: ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల పోరాటం చేసిన మందకృష్ణకు, మరోవైపు పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక పరివర్తకులు, మహజననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను శుక్రవారం రాత్రి హైదరాబాద్ లకిడికపూల్ లోని సెంట్రల్ కోర్టు హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి,పూల బొకే అందించి, శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో అదృష్టమన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించినందున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు బందారం సంతోష్, జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లేశం, సలహాదారులు గజ్వేల్ రామచంద్రం, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్ , ప్రచార కార్యదర్శి కొన్నింటి రాజు, నాయకులు తాజా మాజీ సర్పంచ్ రమెల్ల స్వామి, వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్ చిరంజీవి,పూర్ణ నర్సింలు,నర్సింగరావు, రవి, స్వామి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సి ఆర్ పీ శ్రీను, నాగరాజు, రవి, సంతోష్ జర్నలిస్టులు శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట..



నంగునూరు ప్రజాజ్యోతి : నంగునూరు మండలం నర్మేట పాఠశాలలో శనివారం సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం%డ%2006-07 బ్యాచ్ ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య విగ్రహ ప్రతిష్ట జరిగింది సరస్వతి దేవి విగ్రహాన్ని 2006-07 పూర్వ విద్యార్థులు వారి బ్యాచ్ కి గుర్తుగా విగ్రహ ప్రతిష్ట కు సహకరించారు మండల విద్యాధికారి దేశిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులందరిపై ఆ సరస్వతి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల చైర్మన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**



జగదేవపూర్: ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు ప్రతి గ్రామాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు.శనివారం జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలోని ఆరుట్ల భవన్ లో జరిగిన తీగుల్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఈ వంద సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూనే పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో విజయాలను, ఎన్నో ఫలితాలను దేశ ప్రజలకు అందించిందని, పేద ప్రజలకు విద్య,వైద్యం ఉచితంగా అందాలని కూడు,గూడు కోసం అనేక పోరాటాల నిర్వహించిందని ఆయన అన్నారు.. దేశంలో ప్రస్తుతం పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ ప్రజల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయపడుతుందని,ప్రజల ఆర్థిక స్థితిగతులు చిన్నభిన్నమవుతున్నాయని, పేదరికం పెరిగిపోతుందని, బిజెపి పాలనలో బడా కార్పొరేట్ శక్తులకు ఉన్న ప్రాధాన్యత,సామాన్య ప్రజలకు రైతులకు అందడం లేదని ఇలాంటి పరిస్థితులలో బిజెపి పరిపాలనపై పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాలలో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.. సిపిఐ రాష్ట్ర నాయకులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ఏ పార్టీకి లేని చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉన్నదని నాడు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం సిపిఐ పోరాటం చేసిందని, నాటి నుంచి నేటి వరకు పాలకులు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, సీపీఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో జగదేవ్ పూర్ మండల కార్యదర్శి నరసింహా రెడ్డి,నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ,స్వర్గం రాజేశం,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బేల్దే బిక్షపతి,నాయకులు పోషన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు

# వినూత్న కార్యక్రమానికి ఎంఈఓ శ్రీకారం



జగదేవపూర్: ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి) ఏమామ్మ మీ పిల్లలు ఇంటి దగ్గర బాగా చదువుతున్నారా.. పరీక్షల సమయం పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలి..ఇంటి పనులకు దూరంగా ఉండేలా చూసుకోవాలి..సెల్ ఫోన్ అసలే ముట్టోద్దు..భవిష్యత్తుకు తొలి మెట్టు పదో తరగతే..అంటూ జగదేవపూర్ ఎంఈఓ మాధవరెడ్డి పదో తరగతి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థి ఇంటికెళ్లి పిల్లల చదువుపై ఆరా తీస్తున్నారు. పరీక్షల సమయంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. జగదేవపూర్ మండలంలో ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ఇటిక్యాలతో పాటు మర్కూక్ మండలంలో ఎర్రవల్లి, వరదరాజ్ పూర్, లింగారెడ్డి పల్లి గ్రామాల నుండి వస్తుంటారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవరెడ్డి శతశాతం ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదో తరగతి విద్యార్థుల గ్రామాల్లో సాయంత్రం నుండి రాత్రి వరకు సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులకు సలహాలు ఇస్తున్నారు. ప్రతి విద్యార్థి ఇంటికెళ్లి చదువుపై ఆరా తీస్తూ సూచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవరెడ్డి మాట్లాడుతూ పది ఫలితాల్లో వందకు వంద ఫలితాలు సాధించాలని లక్ష్యంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చెప్పినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఇంటికెళ్లి విద్యార్థులు చదువుపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ఎలాంటి పనులు చెప్పవద్దని సూచించారు. అలాగే సెల్ ఫోన్ ఇవ్వద్దని సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టని పేర్కొన్నారు. భయభ్రాంతులకు గురి కాకుండా ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయుల అడిగి తెలుసుకోవాలని, ఉపాధ్యాయులు కూడా అందుబాటులో ఉంటూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి పది గ్రేడ్ లక్ష్యంగా పెట్టుకుని విద్యను అభ్యసించి పరీక్షలు రాయాలని కోరారు. పిల్లలపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను సాకారం అయ్యే విధంగా విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రతిరోజు తెల్లవారు జామున లేచి రోజుకో సబ్జెక్టు చదవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పదవ తరగతి విద్యార్థుల ఇంటికెళ్లి పరీక్షలపై అవగాహన, చదువుపై ఆరా తీయనున్నట్లు వివరించారు.

# దేవాలయ నిర్మాణాలకు విరాళం అందజేసిన మాల కులస్తులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి ) గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా మహంకాళమ్మ, పెద్దమ్మ, నల్లపోచమ్మ దేవాలయాలను నిర్మాణం చేపడుతున్నారు. శనివారం ఆలయాల నిర్మాణానికి తమ వంతు ప్రజ్ఞాపూర్ మాల కుల సంఘం తరున పెర్క పరశురాములు రూ.5116, తమవంతు సహాయంగా అందజేసిన రాయపోలు పరశురాములు రూ. 11,116, బత్తుల బాబు రూ. 5116, మాల సంఘం తర్పున విరాళంగా అందించారు. కార్యక్రమంలో తాడెం కనకయ్య, బత్తుల మహేందర్, కోడిమళ్ల మల్లేశం పాల్గొన్నారు

# ఆధునిక యుగమా అటవిక యగమా

**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ సూటి ప్రశ్న**

రాయపోల్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి

దళితులు బుల్లెట్ బండి ఎక్కడాన్ని జీర్ణించుకొలేక చెతులు నరకడం చూస్తుంటే ఈ దేశం ఆధునిక యుగము వైపు అడుగులు వేస్తుందా? అటవికం వైపు మళ్ళుతుందా? అనే అనుమానం వస్తుందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికిన దుండగుల ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు డిబిఎఫ్ అధ్వర్యంలో గజ్వేల్ ల్ అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిబి ఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ తమిళనాడు లోని మానమధురై డిగ్రీ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి అయ్యసామి తన బుల్లెట్ ను నడపడాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థు లైన వినోద్, ఆది ఈశ్వరం, వల్ల రాస్ లు స్వామిపై దాష్టికానికి పాల్పడి చేతులు నరికి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆధునిక యుగం లో అటవిక చర్యల కు పాల్పడటం సిగ్గు చెటన్నారు.దేశంలో రాజ్యాంగం అమలు అవుతున్నప్పటికీ తోటి కులాల పట్ల విద్వేషాన్ని పెంచుకోవడం తగదన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సంఘట నపై దళిత




బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం దళితులపైన రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,డిబిఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు చంద్రం,దళిత నాయకులు అరికుల్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత



రాయపోల్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బహుజన జిల్లా నాయకుడు సంబగ యాదగిరి పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయులు ఎండి అఫ్జల్ మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 10వ తరగతిలో మంచి మార్కులు (ప్రతిభ) సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టిన సంబగ యాదగిరి గారికి ధన్యవాదాలు తెలిపారు, గతంలో కూడా యాదగిరి పాఠశాల కొరకు సాయంత్రం పూట అల్పాహారం, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమానాలు పదవ తరగతిలో మొదటి రెండవ ర్యాంకులకు నగదు ప్రోత్సాహకాలు ఇంకా మరెన్నో సేవలు అందించారని ఆయన తెలిపారు, అలాగే గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడీ సెంటర్లలో చదువుతున్నటువంటి చిన్నపిల్లలకు పలకలు బహూకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడ్చల్ నవీన్ మరియు గ్రామ బహుజన సంఘం అధ్యక్షుడు సంబగ రాజేందర్ , ఉపాధ్యక్షుడు దొడ్డి యాదగిరి ,దొడ్డి రాజు, దొడ్డి కరుణాకర్, వేంపల్లి లింగం కొండల్ రెడ్డి, మహమ్మద్ రెహమాన్,ఉపాధ్యాయులు నర్సిములు షకీల్ పాషా , సుధాకర్ , మహిపాల్ , రాజయ్య ,జంపన్న , మహేష్ , అంగన్వాడీ టీచర్స్ అన్నా రెడ్డి గారి మంజుల, సంబగ సువర్ణ ఆయా పెంటమ్మ మరియు గ్రామ పెద్దలు, గ్రామ యువత పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుక నవుతా

**-కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్**

సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యంతో పాటు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై స్పష్టమైన అవగాహన అనుభవం కలిగిన నాయకుడు వై.అశోక్ కుమార్ ని ఎమ్మెల్సీ గా గెలిపించుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై, అధ్యాపకులపై ఉందని టిఎస్ యూటిఎఫ్, టి పి టి ఎఫ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సిద్దిపేట జిల్లా నాయకులు శుక్రవారం సాయంత్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాలతో సంబంధం లేని వారు డబ్బు సంచులతో వక్రమార్గాలతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి చూస్తున్నారని ,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ప్రయత్నం చేస్తున్నారని, వీరి పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తతతో ఉండాలని, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలకోసం నిరంతరం పోరాటాలు చేస్తూ నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలిచిన వై అశోక్ కుమార్ కి యూనియన్లు,జండాలు, ఎజెండాలకు అతీతంగా ఆత్మ ప్రభోధానుసారం ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఉపాధ్యాయ ఎ ంమ్మెల్సీ గా అశోకన్నను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ సీపీ ఎస్ రద్దు చేయించి ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయిస్తామని, 317 జి ఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, కే జి బి వి ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇప్పిస్తానని వారికి కనీస వేతన అమలు చేయిస్తామని, పెండింగ్ లో ఉన్న నాలుగు వేల కోట్ల బకాయిలు, పదవి విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్, మంచి ఫిట్మెంట్ తో పి ఆర్సీ ఇప్పించడానికి కృషి చేస్తానని, గురుకుల



పాఠశాల టైంటేబుల్ మార్పిడి చేయిస్తామని, ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేసి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 57 ప్రకారం నెలవారీ ప్రమోషన్, అర్హత ఉన్న టీచర్లకు %జీూ,వీజూ,ఐఎణజూ%, డైట్ లెక్చరర్ల ప్రమోషన్ ఇప్పిస్తామని, మోడల్ స్కూల్ టీచర్లకు 010 కింద వేతనాలు ఇప్పించడానికి కృషి చేస్తానని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో నిరంతరం పోరాడుతానని తెలిపారు. వ్యక్తి గతంగా ఎలాంటి వ్యాపారాలు లేవని ఉపాధ్యాయుల, అధ్యాపకుల సంక్షేమం, విద్యారంగ ప్రయోజనాలే కేంద్రంగా పనిచేస్తానని, నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుకగా ఉంటానని తెలియజేశారు.మీడియా సమావేశం లో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ .అనిల్ కుమార్, ఎస్సీ ఎస్టీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగల్ వెంకట్, టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, లెక్చరర్స్ యూనియన్ నాయకులు రాజు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ విజేందర్రెడ్డి, సుంచు నరేందర్, ఎస్సీ ఎస్టీ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సురేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి పాడి ఆవు మృతి



కోహెడ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):

మండలంలో శనివారం దుర్ఘటన చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామానికి చెందిన రైతు గుమ్మడి సాయి శ్రీ రామ్ తన పొలంలో పాడి ఆవును మేత కోసం వదిలిపెట్టారు. అయితే, అక్కడి వ్యవసాయ బావి మోటర్‌కు సరఫరా చేస్తున్న విద్యుత్ తీగకు ఆవు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. ఈ ఘటన గమనించిన రైతు, ఘటన స్థలానికి చేరుకునేలోపే ఆవు మృతి చెందింది. వెంటనే పశు వుల వైద్యాధికారికి సమాచారం అందించారు. ఈ ఘటన వల్ల తాను లక్ష రూపాయల నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆకస్మాత్తుగా పాడి ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర మనస్తాపానికి గురైంది. ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి పరిహారం అందించాలంటూ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి

రాయపోల్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నీ ఘనంగా నిర్వహించారు కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ మధు శ్రీవాత్సవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారు బంజారా బిడ్డల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడి వారిని ఐక్యమత్యం చేయడంలోనూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని మార్గాలకు మార్గదర్శకంగా ఉంటూ వారందరినీ ఒకే తాటిపై తీసుకురావడంలోనూ కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా పేరు పొందినారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలను తనిఖీ చేయడం కోసం వచ్చిన హై పవర్ కమిటీ శ్రీమతి హిమబిందు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు



## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

నిజామాబాద్, ఫిబ్రవరి 15 : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్ లో గల సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్ లో పాల్గొని నైవేద్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**బొంరాస్ పెట్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి:**



బొంరాస్ పెట్ మండల కేంద్రంలో శనివారం రోజు బంజారాల ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఎన్నారై తుకారం నాయక్ సహకారంతో మండల పరిధిలోని గొర్ సేన నాయకులు, బంజారా అర్చకులు, తండా నాయకులు యువకుల ప్రోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి భూలక్ష్మి అమ్మ చౌరస్తా వరకు డీజీలతో, భక్తి పాటలతో, ఆటపాటలతో సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని క్రేన్ సహాయంతో పూలమాల ధరించి రంగు ఆర్భాటలతో జయంతి ఉత్సవాలను నిర్వహించుకున్నారు. మండలంలోని అనేక తండాల నుండి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అనేక తండాల నుండి వచ్చిన నాయకులు ఇలాగైనా గుడి నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని పొందడానికి అధికారులకు ఆర్జీలు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశీ నాయక్, రాజేందర్, శంకర్ మహారాజ్, నరసింహ నాయక్, యువకులు మహిళలు, తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ హామీ

**-తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే కుల సర్వే**

**-క్యాబినెట్ తీర్మానం తోపాటు శాసనసభలో చట్టం తీసుకొస్తాం**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి మాట్లాడుతున్నారు**

**-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ ప్రజాజ్యోతి :**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎవరికిఎంతో వారికంతా లో భాగంగా తెలంగాణలో కులగణన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల హామీ మేరకు భారత్ జూడో పాదయాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరిగే సందర్భంలో ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఎవరికిఎంతో వారికంతా రావాలని దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా రాష్ట్రంలో అధికారంలోకి వస్తె రాష్ట్రంలో కుల సర్వే చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. దానిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పక్షాన లక్ష మంది ఉద్యోగులతో 150 ఇళ్లకు ఒకరు చొప్పున కుల సర్వే జరిగిందన్నారు. మేము 100 శాతం సర్వే జరిగిందని చెప్పలేదన్నారు. 3.1 శాతం అందులో హైదరాబాద్ నగరంలో రెండున్నర లక్షల ఇళ్లు మొత్తం 3 లక్షల 54 వేల ఇల్లు మిగిలిపోయాయని చెప్పడం జరిగిందన్నారు. ఒక కోటి 15 లక్షల ఇళ్లకు గాను ఒక కోటి 12 లక్షల ఇళ్లలో సర్వే జరిగిందని తెలిపారు. ఈ సర్వే జరిగిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు సర్వే జరగాలని తీర్మానానికి అరకొరా మద్దతు ఇచ్చి సర్వే జరిగిన తర్వాత కూడా శాసనసభలో చర్చకు పెడితే అరకోరా మద్దతు ఇచ్చి వాళ్ల యొక్క బుద్ధిని చాటుకున్నారని రిజర్వేషన్ల ప్రక్రియ కోసం జరుగుతున్న ఈ కులాల సర్వేలో అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో మాట్లాడింది భారత ప్రధానమంత్రి పుట్టు బీసీ కాదన్నారు. 1994లో చరణ్ దాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మారిందా ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్చుకున్నారా అనే అంశాన్ని పక్కన పెడితే ఒకప్పుడు ఆయన బీసీ కన్వర్ట్ గా మారారని కిషన్ రెడ్డి మిగతా కులాల గురించి మాట్లాడుతున్నారని దేశంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్ మిగతా బిజెపి నాయకులను ప్రశ్నించారు. ప్రధానమంత్రి కులానికి సంబంధించిన ప్రస్తావన తెచ్చి తెలంగాణ బలహీన వర్గాలకు అన్యాయం చేసే ప్రయత్నం మానుకోండి అని అన్నారు. 1994 లో అయ్యాడా 2004 లో ముఖ్యమంత్రి అయిన తరువాత అయ్యాడా అనేది ఐదారు సంవత్సరాల తేడా కావచ్చు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం జరుగుతున్న సర్వేకు మిగిలిన వారికి 16వ తేది నుండి 28 తేదీ వరకు అవకాశం ఇచ్చాం అని మీకు వీలైతే హైదరాబాదు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి ఎక్కడైనా మిస్ అయిన వారిని చైతన్యపరిచి తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండాలని చెప్పండి అని అన్నారు. కుల సర్వే జనాభా లెక్కల్లో పేర్లు ఇయ్యక సమాచారం ఇవ్వక స్పందించక ఏది పడితే అది మాట్లాడితే మంచిది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వే ను చట్టబద్ధం చేయడానికి క్యాబినెట్ లో పెట్టి తెలంగాణ జనాభా లెక్కల్లో 56 శాతం బీసీలు వచ్చారు వాళ్ళకి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన దానికనుగుణంగా క్యాబినెట్ తీర్మానం చేయబోతున్నాం అన్నారు. క్యాబినెట్ తీర్మానం తోపాటు శాసనసభలో చట్టం తీసుకొస్తాం అన్నారు. రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శాసనసభ వేదికగా చట్టం చేయబోతున్నాం ఈ అంశానికి మీరు మద్దతు ఇస్తున్నారా వ్యతిరేకమా చెప్పాలన్నారు. ఈ ప్రతిపాదనను తీసుకుపోయి ఢిల్లీలో ప్రధానమంత్రిని ఒప్పిస్తారా లేదా అని ప్రశ్నించారు. ఎక్కడ తెలంగాణ రాష్ట్రంలో శాసనసభలో ఆమోదం పొంది 42 శాతం రిజర్వేషన్లకు రిజర్వేషన్లకు తీర్మానం జరిగి పార్లమెంట్ లో వంద మంది ఎంపీలతో తీర్మానం చేస్తారని భయంలో పడ్డారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి మాట్లాడుతున్నారని ప్రధానమంత్రి పుట్టుకతో బీసీ కాదు కన్వర్టెడ్ బీసీ అని మీరే ఒప్పుకుంటున్నారన్నారు. 2001లో ముఖ్యమంత్రి అయిన తర్వాత కన్వర్టెడ్ బీసీ అని మేము అంటున్నాం కానీ అంతకుముందే మీ ముఖ్యమంత్రి చేశారని మీరు అంటున్నారు మీరు పుట్టుకతో బీసీ కాదని ఒప్పుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రం నుండి అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకునే కియాశీలకమైన పాత్ర పోషిస్తే బలహీన వర్గాలు మీ పట్ల ఆలోచిస్తాయని ఇది ఎవరికి వ్యతిరేకం కాదని సామాజిక భారతదేశం అన్నారు. వెనుకబడ్డ వారిని ముందుకు తేవాలి ముందున్న వారు వెనకబడ్డ వారికి సహకారం ఇవ్వాలన్నారు. ఇది ప్రజాస్వామికంగా జరుగుతున్న ప్రభుత్వం అన్నారు. ప్రధానమంత్రి మొండికేసి సుప్రీంకోర్టులో అఫిడవిట్ పెట్టీ నేను చేయనే చేయనని కూర్చుంటే ప్రధాన మంత్రిని విమర్శించాల్సి వస్తుందని మీరు నిజంగానే పుట్టుకతో బీసీ అయితే ఇలాంటి మాటలు అనకపోయెవారన్నారు. పుట్టుకతో వచ్చిన వారికి వచ్చిన హక్కు మధ్యలో వచ్చిన వారికి ఆ మార్పు ఎందుకు ఉంటుందన్నారు. ముందే నీ నాయకత్వం స్పందించి రాష్ట్రం నుండి ప్రతిపాదనలు రాగానే కేంద్రం నుండి సిద్ధంగా ఉన్నామని క్రెడిట్ తీసుకోండి అని తెలిపారు. బీజేపీ కుల సర్వేను వ్యతిరేకించేది మీరే సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఫైల్ చేసేది మీరే ప్రధాన మంత్రి పుట్టుకతో బీసీ కాదు అంటే ఖండించేది మీరే ఆలోచించండి అన్నారు. సర్వే తప్పులతడకు అంటారు మతపరమైన అంశాలు జోడించారు అంటారు మీరు చేయరు చేసే వాళ్ళకి అడ్డం పడతారన్నారు..దేశ వ్యాప్తంగా చేయండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎంత ఉన్నారో బయట వాళ్ళు ఎంత ఉన్నారు వారి ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు తెలుసుకోండి అంతే తప్ప జరిగిన మాటలు వక్రీకరించి బలహీన వర్గాలకు అన్యాయం చేయకండి అని హితవు పలికారు.

## శేష దాసులవారిచే నిర్మితమైన శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో పవమాన హామం

**గద్వాల ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలో గల దేవరగట్టు మార్గంలో శేషదాస వరద శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం గద్వాల కు చెందిన న్యాయవాది భీమ్సేన్ రావు ఆధ్వర్యంలో పవమాన హోమం నిర్వహించారు.వేద పండితులు ప్రమోద్,ప్రసన్న,రమేష్,శశాంక దాస్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య హోమాన్ని నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.ఈ సందర్భంగా భీమ్సేన్ రావు మాట్లాడుతూ,ఆంజనేయ స్వామి దేవాలయంలో పవమాన హోమం నిర్వహించాలని కొన్ని ఏళ్లుగా భావించిన చేయలేదని ఈరోజు హోమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అర్చకులు రమేష్ చారి మాట్లాడుతూ,చింతరేవుల అర్చకులు బీమ సేనాచారి వ్యవసాయ పొలంలో శ్రీ శేషదాసులువారిచే నిర్మితమైన ఆంజనేయస్వామి దేవాలయంలో మొదటిసారిగా పవమాన హోమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ధరూరు పట్వారి అయిన శేషదాసులు పెద్ద చింత రావుల ఆంజనేయస్వామి వద్ద తపస్సు చేసి ఆయన అనుజ్ఞతో మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామిని పూజించారు.ఇక్కడ సమీపంలోని దేవరగట్టుకు వెళ్తున్న సమయంలో ప్రజలు భయపడి ఇక్కడ రాకపోవడం గమనించి స్వామివారు అంగారతో ఆంజనేయస్వామిని ఒక శిలపై ఆకారము వేసి తపోశక్తితో స్వామిని ఆవిర్భవింప చేశారు.దానితో అక్కడ సంచరించే బ్రహ్మ రాక్షసినీ ఆంజనేయ స్వామి తరిమి కొట్టాడని చరిత్ర చెబుతున్నది.శేషదాసులు 41 రోజులపాటు దేవరగట్టు పై మౌనకాష్ట దీక్ష నిర్వహించి స్వామి సాక్షాత్కారం పొందారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,దీరేంద్ర దాస్,శ్రీకాంత్ జోషి హర్ష,శ్రీప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపద మిత్ర' మొదటి బ్యాచ్ వాలంటీర్లకు ముగిసిన శిక్షణ





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, ఫిబ్రవరి 15 : అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వంద మందితో కూడిన మొదటి బ్యాచ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు మూడు విడతలుగా 'ఆపద మిత్ర' శిక్షణ అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆపద మిత్ర పేరిట శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విధులు నిర్వర్తించే ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల తరహాలో సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, నేర్చుకున్న అంశాల గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తెయూలో ఘనంగా షబ్బీర్ ఆలీ జన్మదిన వేడుకలు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో పరిపాలన భవనంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచ రెడ్డి చరణ్ మాట్లాడుతూ షబ్బీర్ అలీ ఎన్ ఎస్ యు ఐ నుండి కాంగ్రెస్ పార్టీ కీలక నేతగా ఎదిగిన షబ్బీర్ అలీ ప్రస్థానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ముఖ్యంగా నేటి యువతరానికి ఆయన నాయకత్వం పాఠాలు స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆయన 1989లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై, 31 ఏళ్లకే చెన్నారెడ్డి మంత్రివర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా, మత్స్యశాఖ ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని, 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో విద్యుత్, బొగ్గు, మైనారిటీ సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖల మంత్రిగా పని పనిచేసి ఆయా శాఖల అభివృద్ధి పై చెరగని ముద్ర వేశారని ఆయన అన్నారు.గత కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి నిజామాబాద్ ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని కామారెడ్డి ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా అప్పటి ప్రభుత్వం వైఫల్యా లను ఎండగట్టి ప్రతిపక్ష నాయకునిగా సమర్థవంతంగా సేవలందించారని ఆయన కొనియాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి జిల్లాలో ఎక్కడెక్కడ ఏ నియోజకవర్గాల్లో నిధులు అవసరమో గుర్తించి ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన షబ్బీర్ అలీ మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్ ,భాస్కర్, హరీష్, హరినాథ్ , భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల సమయం, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

–ఈరన్న ప్రధానోపాధ్యాయులు MPPS మురహరిదొడ్డి

ప్రజా జ్యోతి ఫిబ్రవరి/15



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల (PTM) సమావేశంలో భాగంగా ఈరోజు 15.02.2025 స్థానిక మండల పరిషత్ మురహరిదొడ్డి పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ గౌరవ ప్రధానోపాధ్యాయులు సూచించిన అంశాలు. ఇప్పుడు పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులను గైర్హాజర్ కాకుండా రోజు పాఠశాలకు పంపండి. యంగ్ ఆరేటర్ క్లబ్ లో భాగంగా విద్యార్థులు వారు నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు ఇంటిదగ్గర హోంవర్క్ చేస్తున్నారా లేదా ఉపాధ్యాయులు ఇంటి పని ఇస్తున్నారా లేదా చూసుకోండి. స్టడీ అవర్ నిర్వహిస్తున్న విషయం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఉపాధ్యాయులను మెచ్చుకోవడం జరిగింది. పిల్లలు సరిగ్గా చదవకపోయినా, ఇంటిపని చేయకపోయినా ఉపాధ్యాయులను స్వయంగా కలిసి తెలియజేయాలి. ఈ సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మతి.పార్వతమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప ఉప సర్పంచ్ తిమ్మప్ప గారు మరియు మాజీ వార్డ్ మెంబర్లు,తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు యం.ఆర్.అజయ్ . గ్రామ విద్యా వాలంటీర్. లక్ష్మి పాల్గొనడం జరిగింది.

# ఘనంగా నవల్గా హైస్కూల్లో శ్రీ సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

బషీరాబాద్ ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి



బషీరాబాద్ మండలం నవల్గా జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో శనివారం రోజు బంజారా ఆరాధ్య దైవమైనటువంటి సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు పూర్వ విద్యార్థులు బాబు నాయక్ తండ సూర్య గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో సూర్య గణేష్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15న వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలో చెర్లోపల్లి గ్రామపంచాయతీ రాంజీ నాయక్ తండాలో, భీమనాయక్, ధర్మాణిబాయి దంపతులకు జన్మించాడు. నలుగురు కుమారులు వారిలో మొదటి వారు సేవాలాల్ చదువులో మహా జ్ఞానిగా ఉన్నారని ఎవరికి కష్టం వచ్చినా వారు పరిష్కరించేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వర్ గౌడ్, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషి అభినందనీయం



ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 2025

కృష్ణ ఫిబ్రవరి 15 మండలం ముడుమాల గ్రామ ప్రాథమిక పాఠశాల పిటియంలో విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటియం)లో, భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భారతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ ఆధ్వర్యంలో చర్చించిన అంశాలు..విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధి, గ్రూపుల వారిగా వివరణ 40రోజుల ప్రణాళిక అమలు, తీసుకుంటున్న చర్యలు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల హాజరు, గైర్హాజరీ సమస్యలు మధ్యాహ్న భోజనం తనిఖీ, బియ్యం నాణ్యత పాఠశాల అభివృద్ధి ఉపాధ్యాయుల కొరత తదితర అంశాలపై సంపూర్ణంగా చర్చించారు.అదేవిధంగా విద్యార్థుల ఇంటి పని, రాత అంశాలు, వెనుకబడిన విద్యార్థుల గైర్హాజరీ గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు.అనంతరం 1నుండి 5వ తరగతి విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆరోగ్యం పరిశుభ్రత తదితర విషయాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో తరగతి గదులలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బడి వాతావరణం, ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, జిందప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు రామప్ప, మారెప్ప, మధు, గోపాల్, తిమ్మప్ప, మారెమ్మ, జయమ్మ, భీమమ్మ, లక్ష్మీ, తాయమ్మ, వెంకటమ్మ, ఆశమ్మ, మరియు సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, సురేఖ, నర్సమ్మ, చాంద్ బీ, తదితరులు పాల్గొన్నారు..




# డ్రైనేజీ లోకి దూసుకెళ్లిన మౌంట్ బిసిల్ స్కూల్ బస్సు










**-విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం**

**-ఆగ్రహంతో ఆందోళన దిగిన విద్యార్థులు తల్లిదండ్రులు**

జడ్చర్ల : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

విద్యార్థులను పాఠశాలకు తీసుకెళుతున్న ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైనేజీలోకి దూసుకు వెళ్ళింది పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి బస్సు ఢీకొని ఉండుంటే పెను ప్రమాదం సంభవించేది అదృష్టవశాత్తు విద్యుత్ స్తంభానికి బస్సు తాకకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.జడ్చర్ల పట్టణంలోనో సాయి నగర్ కాలనీలో మలుపు వద్ద అతివేగంగా వెళ్తూ మౌంట్ బాసిల్ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు ఒక్కసారిగా డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం చోటుచేసుకున్న ఘటన ప్రాంతంలో పక్కనే విద్యుత్ స్తంభం ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీలుచుకున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని పాఠశాల బస్సు ముందు ఆందోళనకు దిగారు. గత ఏడాది కూడా ఇదే పాఠశాలకు చెందిన బస్సు మహబూబ్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి పై రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తాజాగా మరో మరో ఇదే స్కూల్ బస్సు విద్యార్థుల బస్సే ప్రమాదానికి గురి కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉండడంతో మధ్యాహ్నం నుండి తమ పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్లే సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రమాద విషయం పాఠశాల యాజమాన్యానికి తెలిపిన కూడా ఎలాంటి స్పందన లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్







**-ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.**

నర్వ ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి )

సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త, బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.శనివారం నర్వ మండల పరిధిలోని బుడ్డేగాని తాండా లో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల లో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలువురు లంబాడా నాయకులు సేవాలాల్ మహరాజ్‌కు ఘనంగా నివాళు లర్పించారు.బంజారా సంప్రదాయం ప్రకారం భోగ్ భండార్ సమర్పించి పూజలు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరుపున తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.బంజార నాయకులకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మండల ముఖ్య నాయకులు,వివిద పార్టీల నాయకులు,కార్యకర్తలు, బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.